# యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా

జాతీయ రహదారుల సాక్ష్యంగా రవాణా

చోద్యం చూస్తున్న పోలీస్ రెవెన్యూ అధికారులు


అధికారుల మౌనం వెనుక అర్థం కానీ మర్మం

ఇసుక వాగులను కాపాడాలంటున్న సామాజిక వేత్తలు

వరంగల్ క్రైం, వర్ధన్నపేట/ ప్రభాత వార్త : ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా నిబంధనలు కఠినతరం చేసినా క్షేత్రస్థాయిలో ఇసుకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నా కట్టడి చేసే నాధుడు లేదు.



2లో

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 18, ఫిబ్రవరి 2026 16 పేజీలు


# కోల్‌బెల్ట్‌లో మద్యం సిండికేటుగాళ్లు



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : కోల్‌బెల్ట్ ప్రాంతమైన భూపాలపల్లి పరిసర గ్రామాల్లో మద్యం సిండికేట్ తమ అక్రమ సామ్రాజ్యంను యథేచ్ఛగా సాగిస్తున్నది. మందు ప్రియులను సిండికేట్ దందా నిండా ముంచుతున్నది. ఇందుకు అబ్కారి, పోలీసులు పూర్తి స్థాయి అండదండలు ఇస్తుండటం వలన ఈ అక్రమ వ్యాపారం కోల్‌బెల్ట్ ప్రాంతంను ఆసరాగా చేసుకుని మూడు పూవులు ఆరు కాయలుగా చెలామని అవుతున్నారు. మద్యం షాపు యజమానులు నిభందనల ప్రకారం పనిచేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలిస్తుండటంతో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబంధిత శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తుందనే ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి.

- సిండికేట్‌కు అబ్కారి, పోలీసుల అండదండలు
- జోరుగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు
- మాముళ్ల మత్తులో అబ్కారి, పోలీస్ శాఖ

2లో



2లో

# ఉత్కంఠతో ముగిసిన జనగామ మున్సిపల్ ఎన్నిక..!

– లాటరీపద్ధతిలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ – చైర్‌పర్సన్ సీటు కాంగ్రెస్ కైవసం

– వైస్‌చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపిక

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ఉత్కంఠభరితంగా ముగిసింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రపోటీ నెలకొనడంతో సభ్యుల ఓటింగ్ సమానంగా నమోదైంది. మొత్తం 30మంది కౌన్సిలర్లతోపాటు రెండు ఎక్స్ అఫిషియో ఓట్లతో 16ఓట్లు కాంగ్రెస్‌కు, 16ఓట్లు బీఆర్ఎస్‌కు రావడంతో పరిస్థితి తారాస్థాయికి చేరింది. సమాన ఓట్లు రావడంతో ఎన్నికల అధికారులు రాష్ట్ర మున్సిపల్ చట్టం ప్రకారం లాటరీ పద్ధతిన అనుసరించారు. ఉత్కంఠభరిత వాతావరణంలో నిర్వహించిన లాటరీ ప్రక్రియలో అదృష్టం ఎవరివైపు నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. చివరికి లాటరీలో వచ్చిన ఫలితం ఆధారంగా చైర్‌పర్సన్ పదవి కాంగ్రెస్ పార్టీకి చెందిన కడకంచి బాలమణి కైవసం చేసుకోగా, వైస్‌చైర్మన్ పదవిని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి భూష పర్వతాలు కైవసం చేసుకున్నారు. కాగా, లాటరీ పద్ధతిలో కూడా ఇరుపార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నిక కావడంపట్ల ఒకింత ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పోలీస్ స్టేషన్లో ఎర్రబెల్లి కంటతడి



ఎర్రబెల్లిని పోలీస్ స్టేషన్ తరలింపు... రాజకీయ కక్ష సాధింపు రాజకీయాల్లో ఉండాల ఉండొద్దా అనిపిస్తుంది : మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2లో

నరసింహులపేట,ప్రభాతవార్త : తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల నైపధ్యంలో తొర్రూర్ పట్టణంలో త్రీవ ఉద్రిక్త పరిస్థితుల్లో నెలకుండడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే తొర్రూర్ పట్టణంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వరంగల్ ఎంపీ కడియం కావ్య తన ఎక్స్ అఫీషియ ఓటును ఇప్పటికే వరంగల్‌లో వినియోగిం చుకున్నప్పటికీ తొర్రూర్‌లో ఓటును ఎలా వినియోగిస్తు న్నారని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిరసన వ్యక్తం చేయడంతో ఈ నిరసన నేపథ్యంలో పోలీసులు దయాకర్ రావును అదుపులోకి తీసుకొని నర్సింహులపేట పోలీస్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# కోల్‌బెల్ట్‌లో మద్యం సిండికేట్

## సిండికేట్‌కు అబ్కారి, పోలీసుల అండదండలు

## జోరుగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు

## మాముళ్ల మత్తులో అబ్కారి, పోలీస్ శాఖ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : కోల్‌బెల్ట్ ప్రాంతమైన భూపాలపల్లి పరిసర గ్రామాల్లో మద్యం సిండికేట్ తమ అక్రమ సామ్రాజ్యంను యధేచ్ఛగా సాగిస్తున్నది. మందు ప్రియులను సిండికేట్ దందా నిండా ముంచుతున్నది. ఇందుకు అబ్కారి, పోలీసులు పూర్తి స్థాయి అండదండలు ఇస్తుండటం వలన ఈ అక్రమ వ్యాపారం కోల్‌బెల్ట్ ప్రాంతంను ఆసరాగా చేసుకుని మూడు పూవులు ఆరు కాయలుగా చెలామని అవుతున్నారు. మద్యం షాపు యజమానులు నిభందనల ప్రకారం పనిచేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలిస్తుండటంతో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబందిత శాఖ మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తుందనే ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి. వైన్స్‌లో మాత్రం ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించటం వలన ఎటువంటి లాభం లేదనే కారణంతో మద్యం వ్యాపారులు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మి సొమ్ము చేసుకుంటుండగా, బెల్ట్ షాపు వారు సైతం వారు కొనుగోలు చేసిన ధరకు అదనంగా అమ్మకాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లుపెడుతున్నారు. ఈ విధంగా సిండికేట్‌కు తెరలేపి మద్యంను అక్రమ మార్గంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున బాహటంగా బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా అదనపు రేట్లతో విక్రయాలు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మాకేంటి నెలసరి మాముళ్లు వస్తున్నాయంటూ ఎక్సైజ్, పోలీసుల శాఖకు చెందిన అధికారులు ప్రేక్షక పాత్ర పోషించటం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతున్న అక్రమ సిండికేట్, బెల్ట్ షాపుల విక్రయాలపై మద్యం ప్రియులు కన్నెర్ర చేస్తున్నారు.

### జిల్లా కేంద్రంలోనే సిండికేట్..

వైన్స్ షాపులను సమయానికి ముందే మూసి వేసి బెల్ట్ షాపులను మద్యం ప్రియులు వెళ్లే విధంగా నడుస్తున్నారు. పట్టణంలోని వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు చెందిన వారు మద్యంను ఎంఆర్‌పి ధర కన్నా క్వార్టర్‌కు రూ. 20, బీర్లకు 20 నుండి 30 చొప్పున అమ్మకాలు చేసి స్టాక్‌ను తరలిస్తున్నారు. బెల్ట్ షాపుల వారు వారు కొనుగోలు చేసిన ధర కన్నా అదనంగా క్వార్టర్, బీర్లకు రూ. 20, 30 చొప్పున మద్యం ప్రియుల నుండి ముక్కుపిండి వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైన్ షాపులలో బెల్ట్ షాపుల వారు కొనుగోలు చేసి విక్రయాలు చేయటం చట్టపరంగా తప్పని తెలిసినా సంబందిత శాఖ అధికారులు నెలసరి మామూళ్లు వస్తుండటంతో బెల్ట్ షాపుల నిరోదంకు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి.

### ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే...

భూపాలపల్లి పట్టణంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి. కిరాణం, పాన్‌షాప్‌లు, ఇతర దుకాణాల్లో సైతం మద్యం విక్రయాలను అడ్డుఅదుపు లేకుండా చేస్తున్నారు. ఆసుపత్రులు, కాలేజిలు, స్కూల్స్, ఆలయాలు అనే తేడా లేకుండా బెల్ట్‌షాపులు నడిపిస్తున్నారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపుల నిరోదకంకు చర్యలు తీసుకుంటుందని భావించినా అటు దిశగా ఎటువంటి చర్యలు లేకపోవటం మద్యం ప్రియులను మరింత ఆర్ధికంగా దోపిడికి గురవుతున్నారు. సిండికేట్ నుండి తీసుకున్న మద్యంను అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. సిండికేట్ వారు ఇదో రకం కొత్త తరహా దోపిడికి పాల్పడుతున్నా అడిగే నాధులు లేకుండా పోయారు. దీంతో బెల్ట్ షాపుల జోరు సాగుతున్నది. ఇటువంటి అక్రమ వ్యాపారం సాగుతున్నా సంబందిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ప్రేక్షక పాత్ర పోషించటం పట్ల సర్వత్రా ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా కొద్ది రోజులు పట్టణంలోని వైన్స్‌లలో బీర్లను బెల్ట్ షాపులకు తరలించి కొరత ఉందని నో స్టాక్ బోర్డు పెట్టడం జరిగింది.

### సిండికేట్‌కు ప్రవేట్ సైన్యం....?

కోల్‌బెల్ట్ ప్రాంతంలో నడుస్తున్న మద్యం సిండికేట్ ప్రవేట్ సైన్యంను తయారు చేసి తమ లాభాలను గడించుటకు నియమించింది. వారికి ప్రత్యేక వాహనాలను ఇచ్చి భూపాలపల్లి సిండికేట్ పరిధిలో నడుస్తున్న బెల్ట్ షాపులకు ఇతర ప్రాంతాల నుండి లిక్కర్ రవాణా జరగకుండా చూడటం కోసం ఈ సైన్యం తరచూ రైడింగ్ నిర్వహించటం జరుగుతుంది. భూపాలపల్లి సిండికేట్ పరిధిలోని పలు గ్రామాలకు లిక్కర్‌ను తరలించుటకు కీలక పాత్ర పోషిస్తున్నది. వారికి సిండికేట్ వారు ఇచ్చిన సర్వ అధికారాలతో బెల్ట్ షాపులలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ వారి వలే సోదాలు నిర్వహించటం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి.

### సిండికేట్ మద్యం కాకుంటే పట్టుకోవటమే..

సిండికేట్ మాయాజాలం మరింత విశ్వరూపం ప్రదర్శిస్తున్నది. సిండికేట్ పరిధిలో ఉన్న వైన్స్ నుండి కొనుగోలు చేసిన మద్యంకు ప్రత్యేకించి స్టిక్కర్లు వేస్తుండటంతో ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోవటం కష్టంగా మారింది. ఒక వేళ బెల్ట్ షాపుల వారు ఇతర ప్రాంతాల నుండి మద్యంను కొనుగోలు చేసి విక్రయాలు చేస్తు గుర్తించి మద్యంను లాక్కెళ్లటం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా సిండికేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. స్టిక్కర్స్ లేని మద్యంను ఈ ప్రవేట్ సైన్యం గుర్తించి లాక్కుపోవటం గత కొంత కాలంగా జరుగుతున్నది. స్థానికంగా ఉన్న వైన్స్ నుండి మాత్రమే కొనుగోలు చేసిన మద్యంకు మాత్రమే సిండికేట్ వారు హామీని ఇస్తూ, ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చే మద్యంను మాత్రంను అమ్మకుండా నిరోదించటం జరుగుతున్నది. ఇంతటితో ఆగని సిండికేట్ వారు బెల్ట్ షాపులకు మద్యంను అమ్మటం కోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసి రోజు వారి అమ్మకాలు చేస్తున్నారు.

### ఇందుకు మాముళ్లే కారణమా...?

ఇంత పెద్ద ఎత్తున బెల్ట్ షాపులలో అధిక ధరలతో అమ్మకాలు చేయటం, సిండికేట్ ఇష్టారాజ్యంగా నడుస్తుందంటే ఇందుకు ఆయా శాఖలకు నెలసరి మామూళ్లు ఇస్తున్నారనే నిజం కనబడుతున్నది. ప్రభుత్వ నిభందనల ప్రకారం నడవాల్సిన వైన్స్ అందుకు విరుద్దంగా నడవటం ఆయా శాఖలకు కనబడటం లేదా అనే ప్రశ్న తలేత్తుతున్నది. నెలసరి జీతంతో పాటు అదనంగా మామూళ్లు వస్తున్నందున సంబందిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు మాత్రమే చేస్తూ సంబందిత శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

### కల్తీ మద్యం సైతం అమ్మకాలు...?

పట్టణంలోని పలు వైన్స్‌షాపులలో కల్తీ మద్యంను సైతం విక్రయాలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రోజు వారి విక్రయాలు జరుగుతున్న క్రమంలో ఆయా షాపులలో బ్రాండీ ఇతర బ్రాండ్‌లకు చెందిన మద్యంను కల్తీ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సీసాల మూతలను తొలగించి స్పిరిట్‌తో కల్తీ చేసి సొమ్ము చేసుకుంటున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్సైజ్ శాఖకు చెందిన అధికారులు ఉన్నారా లేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇక్కడి ప్రజలు. విచ్చల విడిగా సాగుతున్న బెల్ట్ షాపుల అధిక ధరల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# యథేచ్ఛగా అక్రమ ఇసుక దందా

**వరంగల్ క్రైం, వర్ధన్నపేట/ఫిబ్రవరి 17 ప్రభాత వార్త :** ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా నిబంధనలు కఠినతరం చేసినా క్షేత్రస్థాయిలో ఇసుకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తున్నా కట్టడి చేసే నాధుడు లేడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో ఇసుక దందా మళ్ళీ జడలు విప్పుతోంది.

మూడు కాయలు ఆరు పువ్వులుగా సాగుతున్న ఈ దందాలో అక్రమార్కులు లక్షలు గడిస్తుంటే, సామాన్యుడు మాత్రం ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకక ఇబ్బందులు పడుతున్నాడు. ఇందిరమ్మ ఇంటికి ఇసుక కావాలంటే అధిక ధరలకు విక్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒక్క ఇసుక ట్రాక్టర్ లోడ్ స్థానికంగానే కావాలంటే 3500 పై మాటే కొనాల్సి వస్తుంది.

### జేసీబీలతో అడ్డగోలు తవ్వకాలు

ల్యాబర్తి సమీపంలోని అకేరు వాగు పరీవాహక ప్రాంతం ఇప్పుడు ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది. రాత్రి పగలు తేడా లేకుండా జేసీబీల సహాయంతో వాగు గర్భాన్ని తోడేస్తున్నారు. పట్టా భూములల్లో ఉన్న ఇసుకను సైతం తోడేస్తూ అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతుండటంతో భూగర్భ జలమట్టం పడిపోయి, రైతులు ఆందోళన చెందుతున్నారు. వాగు పరివాహక ప్రాంతంలో పెద్ద చెట్లు తాటివనం ఉండేవి వాటిని సైతం జేసీబీ ల సహాయంతో పెకిలించి వేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన రైతులను, సామాన్యులను ఇసుక రవాణా దారులతో బెదిరించడం పరిపాటిగా మారింది.

### పేదవాడికి అందని ద్రాక్ష

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరు చెప్పి, స్థానికంగా లభించే ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక్కడే కాకుండా జాతీయ రహదారిగుండా వరంగల్ చేరుకొని ఇబ్బడిముబ్బడిగా అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారు. ఆకేరు వాగులో ఇంత బహిరంగంగా దందా జరుగుతున్నా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. లోగుట్టు పెరుమాళ్ళకెరుక అన్నట్లుగా మారింది అధికారుల తీరు. అన్నీ తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో బాధితులు, రైతులు కలిసి స్వయంగా పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఫిర్యాదు చేసిన కొన్ని రోజులు హడావిడి చేయడం, ఆ తర్వాత మళ్లీ అమ్యామ్యాలు అందగానే దందా యథేచ్ఛగా కొనసాగించడం ఇక్కడ పరిపాటిగా మారింది.

### రైతుల ఆవేదన

ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇసుక తవ్వకాల వల్ల బావుల్లో నీరు ఇంకిపోవడమే కాకుండా, ట్రాక్టర్ లు, జేసీబీల రాకపోకలతో పంట పొలాలు, దారులు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన చెందు తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ల్యాబర్తి ఆకేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పోలీస్ స్టేషన్లో ఎర్రబెల్లి కంటతడి

## ఎర్రబెల్లిని పోలీస్ స్టేషన్ తరలింపు...

## రాజకీయ కక్ష సాధింపు రాజకీయాల్లో ఉండాల ఉండొద్దా అనిపిస్తుంది : మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నరసింహులపేట,ప్రభాతవార్త తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల నైపద్యంలో తొర్రూర్ పట్టణంలో త్రీవ ఉద్రిక్త పరిస్థితుల్లో నెలకుండడంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు అయితే తొర్రూర్ పట్టణంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ ఎంపీ కడియం కావ్య తన ఎక్స్ అఫీషియ ఓటును ఇప్పటికీ వరంగల్ లో వినియోగించుకున్నప్పటికీ తొర్రూర్‌లో ఓటును ఎలా వినియోగిస్తున్నారని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిరసన వ్యక్తం చేయడంతో ఈ నిరసన నేపథ్యంలో పోలీసులు దయాకర్ రావును అదుపులోకి తీసుకొని నర్సింహులపేట పోలీస్ పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ క్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అరెస్టు చేసి నర్సింహులపేట తరలిస్తున్నారని టీఆర్ఎస్ శ్రేణులకు సమాచారం అందడంతో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద టిఆర్ఎస్ నాయకులు పెద్ద మొత్తంలో హాజరై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీసుకెళుతున్న వాహనాన్ని కార్యకర్తలు అడ్డంగా తిరిగి ఆందోళన చేపట్టారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడంతో జిల్లా అధ్యక్షురాలు కవిత మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పోలీస్ స్టేషన్లో మంత్రిని పరామర్శించి అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తాను 45 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉన్నానని ఇలాంటి రాజకీయ కక్ష సాధింపు ఏనాడు చూడలేదని గత ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో కూడా ఇలాంటి రాజకీయ కక్ష సాధింపు చర్యలు తీసుకోలేదు.

## ఉత్కంఠతో ముగిసిన్న

# జనగామ మున్సిపల్ ఎన్నిక..!

మొదటిపేజీ తరువాయి

### – నినాదాలతో హోరెత్తిన సభామందిరం..:



ఓటింగ్ ఫలితాలు ప్రకటించిన వెంటనే ఇరువర్గాల నాయకులు గట్టిగా నినాదాలు చేస్తూ తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కొంతసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఒకదశలో పరస్పర వాగ్వాదాలు తీవ్రరూపం దాల్చడంతో హాల్‌లో గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపుతప్పే సూచనలు కనిపించడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. భారీ బందోబస్తు ఏర్పాటుచేసి హాల్‌లోకి అనుమతులు ఉన్నవారినే అనుమతించారు. మున్సిపల్ కార్యాలయం చుట్టూకూడా కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి క్రమంగా అదుపులోకి వచ్చింది.

### – లాటరీతో నిర్ణయం..:

సమాన ఓట్ల నేపథ్యంలో ఎన్నికల అధికారులు చట్టప్రకారం లాటరీ విధానాన్ని అమలుచేశారు. ఈసందర్భంగా ఉత్కంఠభరిత వాతావరణంలో నిర్వహించిన లాటరీలో విజేతను నిర్ణయించడంతో గెలిచిన వర్గం సంబరాలు జరుపుకోగా ఓడిన వర్గం ఒకింత అసంతృప్తి వ్యక్తంచేసింది. కాగా, ఓటింగ్ జరిపే విధానంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓటింగ్‌లో స్వతంత్ర అభ్యర్థి మంజుల మద్దతు తెలుపుతూ చేతులెత్తడంతో కాంగ్రెస్‌పార్టీకి చెందిన కౌన్సిలర్ చెంచారపు కరుణాకర్‌రెడ్డితోపాటు కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలుపుతున్న స్వతంత్ర అభ్యర్థి పాండు ఇరువురు కూడా మంజుల చేతిని ఎత్తకుండా అడ్డుకోవడంతో హాల్‌లో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. ఈనేపథ్యంలో ఇరుపార్టీలకుచెందిన కౌన్సిలర్ అభ్యర్థుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకోవడంతో పోలీసులు రంగప్రవేశంచేసి వారికి నచ్చచెప్పి శాంతింపచేశారు. అనంతరం నిర్వహించిన లాటరీ పద్ధతిలో కాంగ్రెస్ అభ్యర్థి చైర్‌పర్సన్‌గా ఎన్నిక కాగా, బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారుడు వైస్‌చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

### – రాజకీయాల్లో కీలకమలుపు..:

ఈ పరిణామం జనగామ పట్టణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. సమాన బలం ఉన్న రెండు ప్రధాన పార్టీల మధ్య జరిగిన పోరు భవిష్యత్‌లో పట్టణ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుంది. చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నికల లాటరీ విధానం ప్రజల్లో కూడా ఆసక్తి, చర్చలకు దారితీసింది. మొత్తానికి జనగామ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నిక ఉత్కంఠ, ఉద్రిక్తత, పోలీసు బందోబస్తుతో హైడ్రామాగా మారి పట్టణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది.

## తొర్రూర్ మున్సిపాలిటీ హస్తగతం

**డ్రా పద్ధతిలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక...**


**చైర్మన్ గా తూణం శ్రావణ్, వైస్ చైర్మన్ గా సోమ రజిని రాజశేఖర్..**

*తొర్రూరు ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త)*

తోరూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠ భరితంగా సాగి చివరకు లక్కీ డ్రా తో ముగిసింది మంగళవారం ఉదయం నుంచి పట్టణంలో 144 163 సెక్షన్లో అమలు చేస్తూ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు జిల్లా ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ఎస్పీ లతో పాటు సుమారు 1000 మందితో తొరూరు పట్టణం మొత్తం అష్టదిగ్బంధనం చేశారు పట్టణానికి వచ్చే మొత్తం దారులను భారీ గేట్లు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు



బిఆర్ఎస్ కౌన్సిలర్లను మాత్రమే అనుమతిస్తామని పోలీసులు ప్రకటించడంతో వారిని భారీ బందోబస్తుతో మున్సిపల్ కార్యాల వద్దకు కౌన్సిలర్ ల మధ్యలో మట్టూ భారీ బందోబస్తు తీసుకువచ్చారు తొర్రూర్ మున్సిపల్ లో మొత్తం 16 వార్డులకు గాను బిఆర్ఎస్ కు 9 కాంగ్రెస్ కు ఏడువార్డులను గెలుచుకున్నాయి అయితే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎంపీ కడియం కావ్య ల ఎక్స్ అఫీషియో ఓట్లతో కలిపి కాంగ్రెస్ కు 9కు చేరి ఇరు పార్టీల సంఖ్య సమానమైంది దీంతో ఎన్నికల అధికారి డ్రా పద్ధతిన ఎన్నిక నిర్వహించారు ఈ డ్రాలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు చెరి ఐదు పేర్ల తో డ్రా తీయగా ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి తూణం శ్రావణ్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ లు గెలుపొందారు దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు డ్రా పద్ధతి కాంగ్రెస్ కు అనుకూలంగా రావడం అదృష్టమని విశ్లేష కులు భావిస్తున్నారు ...తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఉత్కంఠ వాతావరణంలో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికగా తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల నిలిచాయి చివరకు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ వైస్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకున్నారు....



## వ్యవసాయ క్షేత్రంలో కేసిఆర్ జన్మదిన వేడుక

*నెల్లికుదురు,ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త)*

రైతు భంధు, రైతు రుణమాఫీతో రైతును రాజుగా చేసిన



మహానీయుడు, తెలంగాణ రథసారథి, ఉద్యమనేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నైనాల బిఆర్ఎస్ నాయకులు ఆకుల మల్లేశం, యాసం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని నైనాల గ్రామానికి చెందిన వ్యవసాయ క్షేత్రమైన పచ్చనిపొలంలో కేసిఆర్ పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు ఆవుల సాయిమల్లు, జాగిరి బుచ్చులు, అనిల్, మహేందర్, దాసరి కుమార్, ఆకుల ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుక

*నెల్లికుదురు,ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంతోపాటు వివిధ గ్రామాల్లో అయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టిన రోజు వేడుకను పురస్కరించుకుని జన్మదిన కేక్‌ను కట్‌చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కాగ మండల కేంద్రంలోని మండల పార్టీ ఆధ్వర్యంలో పిహెచ్‌సిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు పులి రామచంద్రు, వెన్నాకుల శ్రీనివాస్, ఎండి రహిమాన్, ఆదిరెడ్డి, వరిపెల్లి వెంకటేష్ కందగట్ల వెంకటేష్, బిచ్యా, సంజీవలతోపాటు పలువురు పాల్గొనగా, కాచికల్లో గ్రామపార్టీ అధ్యక్షులు సంకినేని కిరణ్‌రావ్, వార్డు సభ్యులు మౌనిక, ఉమాదేవి, ఉపేంద్ర, దేవేందర్ నాయకులు మన్మోహన్‌రెడ్డి, యాకయ్య, నరేష్, కేదారి, ఐలయ్య, నాగరాజులతోపాటుపలువురు పాల్గొన్నారు.



## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

*తరిగొప్పుల, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను తరిగొప్పుల మండలకేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు



పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ మార్గదర్శి, జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, భూక్య జుమ్లాల్, జొన్నగోని సుదర్శన్ గౌడ్, తాళ్లపెల్లి రాజేశ్వర్, పోచయ్య, ఏదెల్లి శ్రీనివాస్ రెడ్డి, చెన్నూరి సంజీవ, ప్రభుదాస్, సర్పంచ్‌లు కుర్రె మల్లయ్య, భూక్య రవి, దండెం శ్రీనివాస్, అంకం రాజారామ్, శ్రీనివాస్, టోనీ, యాదగిరి, సత్తయ్య, సురేందర్, సుధీర్, థామస్, వెంకటేష్, జైపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాన్ని బహుముఖ దృష్టిలో పరిశీలించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సంక్షేమాన్ని కేవలం రాజకీయ కోణంలో కాకుండా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిమాణాల్లో సమగ్రంగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్లో మంగళవారం పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సంకేనేని వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం ఒక వెల్ఫేర్ స్టేట్ అని గుర్తుచేస్తూ, సంక్షేమం రాజ్యాంగ హక్కులలో అంతర్భాగంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. సరళీకృత ఆర్థిక విధానాల నేపథ్యంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు అమలుచేసిన పలు సంక్షేమ పథకాలను ఆయన ప్రస్తావించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్య ఎన్. సుకుమార్ మాట్లాడుతూ, సంక్షేమం దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహంలో భాగంగా ఉండాలని అన్నారు. వీక్షణం" సంపాదకులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడుతూ, ఉచితాలు సంక్షేమ పథకాలు పాలకుల దయాదాక్షిణ్యాలు కాకుండా ప్రజల హక్కులని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, పార్శ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణతో పాటు పలువురు బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు విశ్రాంత ఆచార్యులు పాల్గొన్నారు.







## యూనివర్సిటీ ఫిక్స్డ్ డిపాజిట్లపై ప్రభుత్వం కన్ను

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త) :*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ విశ్వవిద్యాలయ శాఖా ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొని మాట్లాడుతూ యూనివర్సిటీలకు సంబంధించినటువంటి ఫిక్స్ డిపాజిట్ల పై ప్రభుత్వం కన్నేసిందని యోగితా




రానా విశ్వవిద్యాలయాల సంబంధించినటువంటి ఫిక్స్ డిపాజిట్లను వివరాలను అడగడం ఏమిటని అదేవిధంగా ఇంత జరుగుతున్నా కూడా వెన్నుముక్క లేనటువంటి విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్లు, సీనియర్ ప్రొఫెసర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమయ్యారని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని లేవనెత్తుతామని హెచ్చరించారు. గత రెండేళ్లుగా పరిపాలన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని విద్యార్థుల ఫీజుల ద్వారా వచ్చినటువంటి ఫిక్స్ డిపాజిట్లు దోచుకోవడానికి పన్నాగాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, అంబాల కిరణ్ డాక్టర్ ఆగపాటి రాజకుమార్, డాక్టర్ నిమ్మల రాజేష్ అఖిల్, సాయికుమార్, క్రాంతి, వీక్షిత, సరయు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి...!

*బయ్యారం,(ప్రభాతవార్త),ఫిబ్రవరి 17.*

ద్విచక్ర వాహన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఉప్పలపాడు హైస్కూల్ దగ్గర మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మొట్లాతండా గ్రామానికి చెందిన అన్నదమ్ములు దేవరాజ్, విగ్నేష్ ఇద్దరు కలిసి టీఎస్ 26 ఎఫ్ 8869 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై ఉప్పలపాడు వస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి క్రింద పడడంతో తమ్ముడు దేవరాజ్ (20) మృతి చెందారు. అన్నకి తీవ్ర గాయలయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో మృతిచెందిన భూక్యా దేవరాజ్ నీ, తీవ్రంగా గాయవడిన అన్న విగ్నేష్ ను హుటాహుటిన అంబులెన్సులో మహబూబాబాద్ ప్రధాన ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ తిరుపతి ప్రమాద వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.






## వార్డు సభ్యుల దాతృత్వం

### రూ. 30వేల స్టడీ చైర్లు, ప్యాడ్‌లు, మెటీరియల్ పంపిణీ

కాటారం , ఫిబ్రవరి 17, ప్రభాతవార్త




పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో చింతకాని గ్రామ వార్డు సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, ఇటీవల వార్డు మెంబర్లుగా ఎన్నికైన కాటారపు రాజమోళి, కాటారపు రజితతిరుపతి, మరియు ముక్కెర తిరుపతిలు సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులందరికీ అవసరమైన రూ. 30వేల విలువ గల స్టడీ చైర్లు, రైటింగ్ ప్యాడ్‌లు మరియు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం శైలజ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుపై బాధ్యతతో స్పందించి ఈ విరాళాలు అందజేసిన వార్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవ తరగతి కీలకమైన దశ అని, ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దాతలు ముక్కెర తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులు తమకు అందిన ఈ సామగ్రిని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో రాణిస్తామని సంతోషం వ్యక్తం చేశారు.

## తాడిచెర్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మల్హార్ రావు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో మంగళవారం రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు కే సి ఆర్ జన్మదినం సందర్బంగా మంథని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధన్న ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు ఆధ్వర్యంలో తాడిచర్ల సెంటర్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. తాజా మాజీ లక్ష్మి1 రావుల కల్పన మొగిలి (కెవుడా) రాజేశ్వర్ రావు వార్డు సభ్యులు కామ బాపు. శ్యామ్. రాజయ్య. మేనం బాపు గుమ్మడి రవిందర్ గట్టయ్య సాంబయ్య సిద్దుల ఓదెలు కిషన్ రావు మహేష్ నరేష్ రమేష్ శ్రీనివాస్ కిరణ్ కుమార్ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పలిమెల మండలకేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### కెసిఆర్ హాయంలో పలిమెల మండల అభివృద్ధి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆలం సత్యనారాయణ,యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్

పలిమెల, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలకేంద్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు కేసీఆర్ నాయకత్వంలోనే




తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. పలిమెల మండల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు. కొత్తగా పలిమెల మండలం ఏర్పాటుతో పాటు మోదేడు గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం, రోడ్లు, వంతెనలు నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలమైందని, మహిళలకు ప్రకటించిన రూ.2500 ఆర్థిక సహాయం, వికలాంగులు, వితంతువులకు పెన్షన్ పెంపు వంటి అంశాలు ఇంకా అమలు కాలేదని విమర్శించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గంలోని ఇతర మండలాలతో పోలిస్తే పలిమెల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అధిక మద్దతు ఇచ్చారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సారయ్య, గోమాస ఆదినారాయణ, సప్పిడి మాంతయ్య, ఎసయ్య, కలుగూరి సమ్మయ్య, మోతె కిష్టయ్య, పడాల రమేష్, కమ్మల రంజిత్, మడే సత్యనారాయణ, కాల్వపల్లి వెంకటి, జనగామ రామ్మూర్తి, కుమ్మరి పోచమల్లు, మోతె ప్రశాంత్, పాగె సంతోష్, బొచ్చు తిరుపతి, దుంప నరేష్, టింగ రాకేష్, గడ్డెమ్ ఉదయ్ కిరణ్, వాసం నవీన్, బాను చందర్, బాపు, రవి, కాల్వపల్లి శ్రీను, రూపేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్వపూర్‌లో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



కాటారం మండలం, బస్వపూర్ (మేడిపల్లి) గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి స్థానిక సర్పంచ్ పవిత్ర దేవేందర్, ఉపసర్పంచ్ రెడ్డి అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ ధీరజ్ మాట్లాడుతూ.. రైతులు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను పూర్తిగా వాడుకోవాలని, గోపాలమిత్ర సేవలను పొందాలని సూచించారు. పశువులు ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణలో లింగ నిర్ధారిత వీర్యాన్ని ఉపయోగించడం వల్ల మెల్ల జాతి ఆడపిల్లలు పుడతాయని తెలిపారు. ధన్వాడ పశువైద్య అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. దూడ పుట్టిన గంటలోపు జున్ను పాలు త్రాగించాలని, 24 గంటలలోపు టీటీ ఇంజెక్షన్ వేయించుకోవడం వల్ల ధనుర్వాతం నివారించవచ్చని, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పశుగ్రాసాలు సాగు చేయాలని ఆహ్వానించారు. శిబిరంలో టి.రాజశేఖర్ (వీఎ), కిషన్ (వీఎ), గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎన్.ప్రకాష్ రెడ్డి, పశువైద్య సిబ్బంది సుల్తానా బేగం, గోపాలమిత్రలు చిట్యాల శ్రీనివాస్, పశుమిత్ర ఎండీ.నసీమా, వార్డు సభ్యులు, రైతులు హాజరయ్యారు. 52 పశువులకు పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు .



## తెలంగాణ అస్తిత్వ శిఖరం కేసీఆర్

### కాటారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కాటారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



తెలంగాణ జాతిపిత, రైతు బాంధవుడు, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినం సందర్భంగా కాటారం మండల కేంద్రంలో ఘన వేడుకలు నిర్వహించారు. మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పుట్ట మధు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ మరియు మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గారెపెల్లి సెంటర్‌లో కేక్ కట్, స్వీట్ల పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గారె పెల్లి సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో కేసీఆర్‌కు చేసిన సేవలను స్మరించుకుని అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, రత్న సౌజన్య, తోట జనార్ధన్, సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు, బాసాని రవి, బండం రాజమణి, మానేం రాజబాపు, ఉప్పు సంతోష్, ఎస్‌కే మున్వర్, అయిలి రాజబాబు, చీర్ల తిరుపతి రెడ్డి, వంగల రాజేంద్రచారి, తైనేని సతీష్, ఊరగొండ లింగయ్య, మేడిగడ్డ దుర్గారావు, రత్న రమేష్ రెడ్డి, మంథని చిరంజీవి, కాటారపు రాజమోళి, తొంబర్ల రమణ, అజిమిరా దేవనాయక్, తూటి మనోహర్, చకినాల ప్రశాంత్, కొండపర్తి రవి, గాజుల విక్రమ్ కుమార్, చీమల వంశీ, బోడ తిరుపతి, జిమ్మిడా వంశీ, బొడ్డు రాజబాపు, జాగిరి మహేష్, జాడి శ్రీశైలం, దుర్గం దుర్గయ్య, కొండా తిరుపతి, ముసపురి ఐలయ్య, సంగటి రమణారెడ్డి, అంబటి సాగర్, శ్రీరాముల రజినీకాంత్, పోత సంతోష్, ఎండీ జమీర్, ఒలపు శ్రీనివాస్, దుర్గం రమేష్, పాగే రజాకర్, రామిల్ల అంజి, జాడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

కేసీఆర్ 72 జన్మదిన సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో బానాసంచ కాల్చి, కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారు. రాష్ట్రం నాకు ముఖ్యం, నా ప్రాణం తెలంగాణ, తెలంగాణకు నీళ్లు రావాలి, నా ప్రజలు బాగుపడాలన్నారు. దాన్ని నేను కళ్లారా చూసి సంతోషపడాలిఖి అన్నదే ఆయన లక్ష్యమన్నారు. అదే స్ఫూర్తి, పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, యువజన విభాగం అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మహిళా విభాగం బాధ్యులు, విద్యార్థి విభాగం నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



-ఖానాపురంలో....: కేసీఆర్ 72 జన్మదిన సందర్భంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ ఖానాపూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు రామసహాయం ఉపేందర్రెడ్డి, జాటోతు సదర్‌లాల్, ఉపసర్పంచులు ఉప్పు రాజు, భూషణబోయిన రాజు, సింగు సుధాకర్, పార్టీ నాయకులు వేములపల్లి సునీత, ఈలపొంగు కొమరమ్మ, గుండ్లపల్లి మంజుల, మోలానా, తిరుపతిరెడ్డి, రవీందర్రావు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ వడ్డే రాజశేఖర్, వల్లపు శ్రీను, గుండ్లపల్లి విజయ్, జాకీర్, హుస్సేన్ గుగులోత్ కిషన్, దేవినేని ప్రసాద్, ఆబోతు అశోక్, మర్రి రామస్వామి, భూక్య వెంకన్న, మారబోయిన రాములు, బొప్పిడి పూర్ణ చందర్రావు, రాగం సతీష్, భూషణబోయిన శ్రావణ్, బంధారపు శ్రీనివాస్, నూనెల కుమారస్వామి, గోగినేని శ్రీను, పిన్నింటి రామారావు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

-చెన్నారావుపేటలో....: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిరస్థాయిగా నిలుస్తారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపించేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఒక దశలో ప్రాణాలు సైతం లెక్కచేయక తెలంగాణ కోసమే ఆమర నిరాహార దీక్ష చేపట్టడన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడన్నారు. ఎన్నో ఆదర్శమైన సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. ఆయన చూపిన మార్గం ఎందరికో ఆదర్శమన్నారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కెసిఆర్ ఆధ్వర్యంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ జక్కా అశోక్‌తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

-నల్లబెల్లిలో....: రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన కారణజన్ముడు కేసీఆర్ అని మాజీ జెడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన జరిగిన జన్మదిన కార్యక్రమం సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం స్వయంపాలన లక్ష్యంగా ప్రాణాలను తెగించి పోరాడిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

గార్ల, పిబ్రవరి17, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం గార్ల మండలకేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధ, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, మైనార్టీ అధ్యక్షులు షఫియుద్దిన్, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బాలబిక్షం, వెంకటేశ్వర్లు, దేవెందర్, సక్రు, శ్రీనివాస్, రాములు, ప్రభాకర్, కిరణ్, అనిల్, శివాజి, చంద్రశేఖర్, కొండలరావు, శివాజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపల్లి గ్రామంలోఅనారోగ్యంతో మరణించిన మైదం సమ్మయ్య పార్థివదేహానికి సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని రంజిత్, వార్డు సభ్యులు ఎరుకల పద్మ, గాజు శివాజీ, కుక్కమూడి రాజేందర్, ద్యాగం రాణి నర్సింగం, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు రాధారపు వనయ్య, ఎరుకల సురేష్, మాజీ వార్డ్ మెంబర్ అల్లాపురం ప్రదీప్, మాస మొగిలి, మైదం దిలీప్, రాధారపు శ్రీనివాస్, కుక్కమూడి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బీచ్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

నెక్కొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రాల హద్దులు దాటి కెసిఆర్‌కు ఉన్న ప్రజాదరణకు ఈ వేడుకలు మరో నిదర్శనంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మాజీ ఎంపీపీ, తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యులు గటిక అజయ్ కుమార్ కేక్ కట్ చేసి కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని రాజకీయ శక్తిగా మలిచిన నాయకుడు కెసిఆర్. ఆయన నాయకత్వం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తోంది. అని స్పష్టమైన రాజకీయ వ్యాఖ్యలు చేశారు. వేడుకల్లో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, నెక్కొండ రామాలయం కమిటీ మాజీ చైర్మన్ గన్ను కృష్ణ, యువ నాయకులు గోపాగాని శ్రీకాంత్, తిప్పని సుభాష్ తో పాటు పెద్ద సంఖ్యలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కెసిఆర్ అభిమానులు పాల్గొన్నారు. బీచ్ ప్రాంతమంతా కెసిఆర్ జిందాబాద్, తెలంగాణ గుండెచప్పుడు కెసిఆర్ నినాదాలతో హోరెత్తింది.

## పదొవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు

చిన్నగూడూరు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:



రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదొవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు. మంగళవారం చిన్నగూడూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూర్బా పాఠశాల, జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ పదొవ తరగతి ప్రీఫైనల్ పరీక్షల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా పరీక్షలు పూర్తిగా ఎస్ఎస్‌సి బోర్డు నమూనాలో నిర్వహించబడుతున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్షలకు విద్యార్థులందరు హాజరయ్యేలా చూడాలని పదొవ తరగతి విద్యార్థులందరు వందశాతం ఫలితాలు సాదించాలని అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. బ్లూప్రింట్ ప్రకారం ముఖ్యమైన ప్రశ్నలకు ప్రాధాన్యత ఇవ్వడం, మోడల్ పేపర్లను సాధన చేయడం వంటి అంశాలు విజయానికి దోహదపడుతాయని తెలిపారు. డిఈవో వెంట జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఎంఈవో రవికుమార్‌లు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మిత్రులు

నెక్కొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



2003-2004 బ్యాచ్‌కు చెందిన నెక్కొండ విద్యోదయ హైస్కూల్‌కు సంబంధించిన అప్పలరావుపేట నివాసి బాల్యమిత్రుడు గుజ్జేటి శ్రావణ్ కుమార్ మాతృమూర్తి గుజ్జేటి యకాంత మరణించినందున బ్యాచ్ మిత్రులందరికీ 24500 రూపాయలు శోక సముద్రంలో ఉన్న ఆ కుటుంబాన్నికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో సిరి పోతుల సురేష్, యుద్ధం అశోక్, పున్నం శ్రావణ్ రెడ్డి, బిల్లా మహేష్, గుండెబోయిన రాజేందర్, హరికృష్ణ, ముత్తినేని రమేష్, జనగం అనిల్, కుంట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా క్లెయిమ్ అందజేత

చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మరాఠి భీరయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బీమా చేయించగా బీమా మొత్తం 6,24,982 వారికి అందించారు. దీంతో పాటు ప్రతినెల 3వేల రూపాయల పెన్షన్ పది సంవత్సరాల వరకు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ జీవితబీమా అనేది ఒక సామజిక బాధ్యత, సామజిక అవసరం అని, పాలసీ చేయడం వల్ల ఆపద సమయంలో కుటుంబానికి ఆసరాగా ఉంటుందని చెప్పారు. డిఓలు కామని రవీందర్, హంస వెంకటేశ్వర్లు, సంస్థ ఉద్యోగులు శివాజీ, మధుకర్, ప్రవీణ్ చరణ్ రాజ్, జకీర్ హుస్సేన్, విజయ్ రెడ్డి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# వేసవికి అంతరాయం లేని విద్యుత్ సరఫరా

రంజాన్ నేపథ్యంలో మసీదులు,దర్గాలకు నిరంతర విద్యుత్

33 కేవీ ఇంటర్‌లింకింగ్ పనులు మార్చిలోపు పూర్తి చేయాలి.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** టీజీఎన్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ టి.మధుసూదన్ మంగళవారం ములుగు సర్కిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని మసీదులు, దర్గాలకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 33 కేవీ ఇంటర్‌లింకింగ్ పనులను మార్చిలోగా పూర్తి చేయాలని, వేసవిలో పెరిగే లోడ్‌కు అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు అవసరమైన చోట అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఉపకేంద్రాల పురోగతిపై సమీక్షించి, ఒక ఫేజ్ ట్రాన్స్ఫార్మర్లకు ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు విద్యుత్ కనెక్షన్లు ఆలస్యం కాకుండా సకాలంలో మంజూరు చేయాలని ఏఈలకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ఎస్ఈ (ఆపరేషన్) ఆనందం, డీఈ (ఆపరేషన్) కన్నరాజు, డీఈ (ఆపరేషన్) ఏటూరునాగారం జె. పురుషోత్తం, డీఈ (కన్స్ట్రక్షన్ , ఎం ఆర్ టి ) సదానందం, ఎస్ఏఓ, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తాళ్ళపాడు సెంటర్‌లో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ చూపిన దీక్ష, పట్టుదల, త్యాగాలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో అనేక పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారతకు బాటలు వేశారని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండి, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గై అశోక్, పాలంపేట సర్పంచ్ చల్లగొండ రాజు, కాసర్ల కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య, చంటి భద్రయ్య, చిక్కుల కళ్యాణ్ గోపి, నాయకులు నూనె రమేష్, రాజేందర్, తోట సంపత్, అలీ మియా, ప్రసాద్ రెడ్డి, బోయిన్ సదయ్య,రవి, మాజీ సర్పంచులు ఉపసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**వెంకటాపురం ప్రభాతవార్త** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు వెంకటాపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రోడ్డు భవనాల విశ్రాంతి భవనం యందు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేకు కట్ చేసి కేసిఆర్ ఫోటో కి పాలాభిషేకం చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. 2001 వ సంవత్సరంలో పార్టీ పెట్టి తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించిన నాయకుడు కేసి ఆర్ అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసిఆర్ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలోనే నెంబర్ వన్ తెలంగాణగా తీర్చిదిద్దారని తెలియచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి, మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, వేల్పూరి లక్ష్మీనారాయణ , చిడెం రవికుమార్, ముడుంబా శ్రీనివాస్, శాంతమూర్తి యాదవ్, సర్పంచులు



పూజారి ఆదిలక్ష్మి, డి రమ్య, సోలం ఓంపతి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి, బట్ట నాగేంద్ర, మాచర్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్వరాష్ట్ర సాధకునికి జన్మదిన శుభాకాంక్షలు

### ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ బడే నాగజ్యోతి

**ప్రభాతవార్త ఏటూరునాగారం, ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అలుపెరుగని పోరాట యోధులు , సంక్షేమ ప్రదాత బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి హాజరై ,నాయకులు, కార్యకర్త లు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ హర్షధ్వనుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సామాజిక వైద్యశాలలో నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన అపర భగీరథుడు, సంక్షేమ ప్రదాత, తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ తుమ్మ.మల్లారెడ్డి, నూతి కృష్ణమూర్తి , కు నూరు అశోక్ గౌడ్, ఎండి.ఖాజాపాషా కుమ్మరి చంద్రబాబు , గార ఆనంద్ ,కర్ర. రవీందర్, మాధరి.రాంబాబు, యాలం.దేవేందర్, పోరిక.సరితశ్రీనివాసు, ఈసం.సాయికుమార్, కామండ్ల.మహేందర్, తుమ్మ.విష్ణుతేజరెడ్డి, దన్నపనేని.కిరణ్, బెదిక రమేష్,కాళ్ల రామకృష్ణ, పెంచికల.లక్ష్మీ నారాయణ, కొండగొర్ల. తిరుపతి,తరుణ్,తాటి.జస్వంత్, మొగిలి.శ్రీనివాస్ రెడ్డి, సూడిది.లక్ష్మీనరసయ్య, మరియు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## గోదావరిలో మునిగి జన రవి మృతి

మంగపేట ఫిబ్రవరి17, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన జాన రవి (45), ఆదివారం ఉదయం 10 గంటలకు మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎవరో తెలిసిన వారు గోదావరికి ఎడ్లబండి వెళ్తుంటే ఇతను కూడా వారితో వెళ్లారని స్థానికులు తెలిపారు. అప్పటి నుండి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామం లో వెతికినా ఆచూకీ తెలియలేదని మంగళవారం ఉదయం గోదావరికీ వెళ్లిన వారికి నీటిపై తెలియా డుతున్న శవం కనిపించడంతో గ్రామ పంచాయతీ వారికి సమాచారం అందించారు. అతన్ని గుర్తు పట్టిన కుటుంబ సభ్యులు మంగపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని మంగపేట ఎస్ ఐ టీ వీ ఆర్ సూరి వివరాలు తెలిపారు. నదిలో స్నానానికి వెళ్లిన రోజు నుండీ కనిపించకపోయే సరికి అతని గురించి వెతుకుతుండగ, గోదావరి నది ఇంటెక వెల్ సమీపంలో ప్రమాద వశాస్తూ నీట మునిగి చనిపోయి నీటిపై తెలియాడుతూ కనిపించిందని అతని అన్న జాన శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. అయన తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రభాత వార్త వాజేడు



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు 72 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ధర్మవరం గ్రామం లో కార్యకర్త లు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగ్గా ఆర్ యస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షుడు పెనుమాల్లు రామకృష్ణ రెడ్డి హాజరుయి కేక్ కట్ చేసినారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ ని అభివృద్ధి పథం లో నడిపారని అన్నారు. ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గార తిరుపతి,బిఆర్ యస్ మండల ప్రధాకార్యదర్శి సోమిడి నరసింహా రావు, మండల పార్టీ ఉపఅధ్యక్షుడు కోత్తగట్టు సాంబమూర్తి.,యూత్ మండల ప్రధాకార్యదర్శి బొల్లే అధినారాయణ, చింతూరు సర్పంచ్ తెల్లం సుమాంజలి, ధర్మవరం పేరూరు చింతూరు ఉప సర్పంచ్ లు బొల్లే సూర్యం, తాడురి. సంపత్, సురేశ్. బిఆర్ యస్ పార్టీ నాయకులు అల్లి సూరిబాబు, తెల్లం బుల్లేశ్వరారావు, బచ్చు సత్యనారాయణ.,పాయం జానకిరమణ, మీనయ్య, కీసారి రాజు, బలుసుపాటి రాజు,సద్దనపు . చారి,బోల్లే.శేషు, పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శికి సత్కారం

**ప్రభాత వార్త వాజేడు**



వాజేడు మండలంలోని పూసుర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి మహ్మద్ హసీనా భేగం మరియు పంచాయితీ సిబ్బంది కుమ్మరి సరబాబు ని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రజలకు అవిశ్రాంతంగా విశిష్టమైన సేవలు అందించినందుకు గాను పూసుర్ సర్పంచు దబ్బకట్ల. సుమన్ వార్డ్ మెంబర్స్ మరియు గ్రామ పెద్దలు నల్లబోయిన లింగయ్య, బడే నాగేశ్వరరావు, నల్లబోయిన సర్వేశ్వరావు, ఉప సర్పంచ్ జనగం. లక్ష్మనరావు,వార్డ్ మెంబర్స్ నల్లబోయిన. అన్నపూర్ణ, తోలెం. రవీందర్,బడే.లక్ష్మీ,గ్రామ ప్రజలు బడే.షణ్ముఖ రావు, ఇండ్ల.సమ్మయ్య తదితరులు ప్రజలు పాల్గొన్నారు

# కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో మానవహక్కుల అవగాహన సమావేశం

**వెంకటాపురం అర్బన్:**

కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో, మానవహక్కుల కమిటీ సహకారంతో మానవహక్కులపై అవగాహన సమావేశం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి మానవహక్కుల కమిటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య గారు తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు హరికృష్ణ గారు, మండల కమిటీ అధ్యక్షులు జయరాజు గారు, జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు గారు, రాష్ట్ర ఈసీ మెంబర్ ఏడుకండలు గారు, మంగపేట మండల అధ్యక్షులు మరియు వారి బృందం, అలాగే వెంకటాపురం మండల మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షులు మరియు వారి బృందం ఈ సమావేశంలో హాజరయ్యారు. కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు గారు మాట్లాడుతూ, మానవహక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని, అవి ఎక్కడ ఉల్లంఘించబడినా వాటికి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలిపారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య గారు మాట్లాడుతూ, మానవహక్కుల ఉల్లంఘనలు




చాలా వరకు కుటుంబ స్థాయిలోనే ప్రారంభమవుతున్నాయని, ప్రతి కుటుంబంలో పరస్పర గౌరవం, సమానత్వం ఉంటే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మానవహక్కులు ఉల్లంఘించబడితే తమ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 350 మంది ప్రజలు హాజరై మానవహక్కులపై అవగాహన పొందారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవహక్కుల పట్ల చైతన్యం పెంపొందించడంలో కాఫెడ్ సంస్థ మరియు మానవహక్కుల కమిటీ కీలక పాత్ర పోషించాయి.

# తీరు మారని దేవదాయ శాఖ

**సాంస్కృతిక కార్యక్రమాల కళాతోరణం పై భక్తులు, కళాకారుల పెదవి విరుపు**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ఘనంగా ఉత్సవాలు జరుపుతారని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలే కాకుండా కరీంనగర్ ఖమ్మం జిల్లాల నుండి ఎంతో ఆసక్తితో రామప్పకు భక్తులు భారీగా తరలివస్తారు. అందుకు తగ్గట్టుగానే పార్కింగ్, మంచినీటి, పారిశుద్ధం, వైద్యం, రవాణా, తదితర సంబంధిత శాఖలన్నీ ఏర్పాట్లు చేస్తారు. కానీ దేవదాయ శాఖ మాత్రం "మేమింతే, మేము మారం" అన్న రీతిలోనే కొనసాగుతున్నారు. తెలుగు రాష్ట్రాలలోనే ఏకైక యునెస్కో గుర్తింపు పొందిన శైవ క్షేత్రం రామప్ప దేవాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమాలే ఇందుకు నిదర్శనం. సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా



ఉన్నప్పటికీ, దానికి ఏర్పాటుచేసిన స్టేజి (కళాతోరణం) అక్కడికి వచ్చిన కళాకారులను, భక్తులను విస్మయానికి గురిచేసింది. వరంగల్ కు చెందిన విద్యారణ్య ప్రభుత్వ నృత్య కళాశాల ఆధ్వర్యంలో శాతరాజు నవ్యజ పేరని బృందం 12 మంది నృత్య కళాకారులతో పేరని శివతాండవం, పేరని లాస్యం, కూచిపూడి నృత్యం, తదితర కళా ప్రదర్శన అద్భుతం అనేలా భక్తులను ఆకట్టుకున్నాయి. కానీ స్టేజి అలంకరణ లో కనీస అలంకరణ లేకుండా నాలుగు గుంజలు, నాలుగు బల్లలు వేసి స్టేజి వేశారు. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తుంటే అందుకు తగ్గట్టుగా కళాతోరణం లేకపోవడం వల్ల కళాకారులు, భక్తులు, అసహనం వ్యక్తం చేశారు. ఇది ప్రతి ఏటా జరిగే తంతునే అని కొందరు భక్తులు విమర్శిస్తున్నారు. సంవత్సరానికి సుమారు 40 లక్షల ఆదాయం వస్తున్నప్పటికీ దేవదాయ శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియడం లేదని భక్తులు వాపోతున్నారు. జాతర రెండు రోజుల ముందు మంత్రి సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష చేసి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని దేవదాయశాఖ అధికారులను ఆదేశించినప్పటికీ పెడచెవిన పెట్టడం వారి అశ్రద్ధకు నిదర్శనం.

# ఏటూరునాగారం వార్త

## ఘనంగా తెలంగాణ జాతిపీత కేసిఆర్ జన్మదిన వేడుకలు.

**మంగపేట ఫిబ్రవరి17, ప్రభాతవార్త.**



తెలంగాణ జాతిపీత, బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో మంగపేట కస్తూరి బాయి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసిన మంగపేట మండల కమిటీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీ ఎస్ చైర్మన్ తోట రమేష్,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, బడిశా నాగరమేష్, మాజీ పిఏసీ ఎస్ వైస్ చైర్మన్, కాడబోయిన నరేందర్,జిల్లా నాయకులు యడ్లపల్లి నర్సింహా రావు, కోరం రాంమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, యాగ్గడి అర్జున్, పొదెం రాంబాబు, మునిగేలా సాంబులు, పార్టీ సీనియర్ నాయకులు, మాలికంత శంకర్, పబ్బోజు సత్యనారాయణ, చల్లగురుగుల తిరుపతి, పంజాల సత్యం, బుట్టో, మాడి శోభన్, పూజారి శ్రీనివాస్, మూగల రమేష్, మాటూరి ఏడుకొండలు, రావుల కేశవులు, యూత్ నాయకులు, నిమ్మగడ్డ ప్రవీణ్, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్, కొమరం చంటి, సుంకోజ్ ప్రశాంత్, సుధీర్, రమేష్, నరేష్, రాకేష్, రామకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ వారియర్స్ మునిగేలా నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యులకే స్వామివారి కల్యాణ దర్శన ప్రాప్తిరస్తు

**సామాన్య భక్తులను చూడనివ్వని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** సంవత్సరానికి ఒకసారి వచ్చే శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం, అందులోను మహాశివరాత్రి పండుగ రోజు, మరియు జాగరణ, ఇవన్నీ ఒకే రోజు కలిసి వస్తే భక్తుల ఆనందం వర్ణనాతీతం. కానీ శ్రీ రామలింగేశ్వర స్వామి రామప్ప దేవాలయంలో స్వామివారి కల్యాణం కనులారా చూద్దామని వచ్చిన భక్తులకు నిరాశే ఎదురయింది. స్వామి వారి కళ్యాణం లో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ మిల్కూరి ఐలయ్య దంపతులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ దంపతులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ చల్లగుండ రాజు దంపతులు, ఇంకా కొంతమంది భక్తులు పాల్గొన్నారు. అయితే సామాన్య భక్తులకు కళ్యాణ వద్దకు అనుమతి లేదంటూ ప్రవేశాన్ని అధికారులు మూసివేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి 10 గంటలకు శ్రీ భవాని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణం వేద పండితుల బృందం అత్యంత వైభవేతంగా జరిపించారు. దాదాపు 2000 మంది భక్తులు వీక్షించే స్థలం ఉన్నప్పటికీ 150 మంది విఐపి లను అనుమతించి సామాన్య భక్తులను సంబంధిత అధికారులు అనుమతించలేదు. సుదూర ప్రాంతాల నుండి కనులారా కళ్యాణం చూడం కోసం రామప్పకు వచ్చిన భక్తులకు అనుమతి లేకపోవడంతో నిరాశతో భక్తులు వెనుతిరిగారు.

# జేడీ మల్లంపల్లిలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**మల్లంపల్లి,ప్రభాతవార్త:**



జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సర్పంచులు ఆకుల మల్లేష్, కార్తీక్, ప్రస్తుత వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం చివరలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రటరీ పదవికి గోల్కొండ రవి రాజీనామా.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా జేడి మల్లంపల్లి మండలానికి చెందిన మాజీ సర్పంచ్ గోల్కొండ రవి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రటరీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన పార్టీ నాయకత్వానికి తన రాజీనామా సమర్పించినట్లు తెలిపారు. గతంలో దివంగత కాంగ్రెస్ నాయకుడు నల్లెల్ల కుమారస్వామి చొరవతో ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన గోల్కొండ రవి, సుదీర్ఘకాలంగా



కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేశారు. మంత్రి సీతక్కకు సన్నిహిత అనుచరుడిగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనదైన పాత్ర పోషించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వ్యక్తిగత, రాజకీయ కారణాల రీత్యా తాను ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రటరీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు గోల్కొండ రవి తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కాలంలో తనకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గోల్కొండ రవి రాజీనామా పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ములుగు మున్సిపాలిటీ ఎన్నికల తర్వాత జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాల మధ్య ఈ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణ సాధన-అభివృద్ధి దిశగా కెసిఆర్ ప్రయాణం

**శాయంపేట, ఫిబ్రవరి 17 (ప్రభాత వార్త):**

తెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు పోరాడి రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన నేతగా కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నిలిచారని శాయంపేట ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2001లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రీయ సమితి (ప్రస్తుతం బీఆర్ఎస్) స్థాపించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపుతూ గ్రామ స్థాయి నుండి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగించారని తెలిపారు. 2009లో ప్రారంభమైన నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, అనంతరం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన ప్రక్రియను ప్రారంభించిందని పేర్కొన్నారు. దీర్ఘకాల పోరాట ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం 10 ఏళ్ల పాలనలో సాగునీరు, విద్యుత్, రైతు



సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో తెలంగాణను ముందంజలో నిలిపారని కొనియాడారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ కేసీఆర్ నాయకత్వం అవసరమని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మారపల్లి మోహన్, నాయకులు పొడిశెట్టి గణేష్, రంగు మహేందర్, మచ్చయ్య, కరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట,దర్గా ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలి

**కాజిపేట్ ఫిబ్రవరి17(ప్రభాత వార్త)**

కాజీపేట మండలంలోని 48వ డివిజన్ దర్గా ప్రాంత సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దర్గా ఏరియా పార్టీ సమావేశం పార్టీ నాయకులు తొట్టె మల్లేశం యాదవ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ, దర్గా ప్రాంతంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి 3 ఏండ్లుగా పూర్తి కావడంలేదని రైల్వే శాఖ అభివృద్ధిని నిర్మిస్తున్నప్పటికీ భూ సేకరణ చేయకపోవడం వలన ప్రైవేటు వ్యక్తులు భూమిని ఇవ్వకపోవడం వలన ఆ బ్రిడ్జి నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని భూమిని ప్రభుత్వం వెంటనే సేకరించి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంతం వాసులకు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దర్గాలోని ఈ రైల్వే గేట్ గుండా నిత్యం రెండు వందల పైగా రవాణా, వాణిజ్య రైళ్లు ప్రయాణిస్తుంటాయని రైళ్ల రాకపోగల వలన గేటు పడటం వలన అత్యవసర పనుల మీద వెళ్లవలసిన ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు రవాణా సౌలభ్యం కొరకు వెంటనే ఈ బ్రిడ్జిని పూర్తి చేయాలని అన్నారు. అలాగే దర్గా చెరువు మత్తడి బట్టుపల్లి వైపుకు వెళ్లే రోడ్డు మీద



నుండి ప్రవహించడం వలన వర్షాకాలంలో వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా ఈ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ మత్తడి వద్ద ఒక బ్రిడ్జిని నిర్మించాలని అన్నారు,, ఈ సందర్భంగా పలువురు, పార్టీ సభ్యులు సానుభూతిపరులు ఈ ప్రాంతంలోని ప్రతి సమస్యను పరిష్కరించాలంటే మనకు కూడా అధికారం ఉండాలని రాబోవు కార్పొరేషన్ ఎలక్షన్లలో ఈ 48వ డివిజన్ నుండి సిపిఎం పార్టీ అభ్యర్థిని పోటీ చేయించి కార్పొరేటర్ గా గెలిపించుకోవాలని అందుకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పరిశీలించాలని కోరగా, పార్టీ సభ్యులు, సానుభూతిపరులతో మరొకసారి సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై చర్చిద్దామని 48వ డివిజన్ లో పార్టీని బలోపేతం చేసి రాబోవు కార్పొరేషన్ ఎన్నికలలో పోటీకి సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు చుక్కయ్య పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి.సాంబయ్య, పార్టీ సభ్యులు మేక మల్ల బాబు, మంద.సుందర్, మానుపాటి ఎల్లయ్య, తాళ్ల పెంటయ్య, జన్ను కొమురయ్య, ఆరూరి సురేష్, తాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి గోస తీర్చిన ధీరుడు కేసీఆర్

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

**ఫిబ్రవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కేసీఆర్ 72 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కేసీఆర్ గోత్ర నామాలతో వారి కుటుంబ సభ్యుల పేరిట అర్చనలు చేశారు. అనంతరం దేవాలయ ఎదుట ఉన్న నిరుపేదలకు దుప్పట్లు పంచిపెట్టారు. అదే విధంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ గారితో కలిసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులు ఇద్దరి ఫీజులు చెల్లించి వారికి రశీదులు అందజేశారు. దివ్యాంగులు కేసీఆర్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ



ముమ్మాటికీ కేసీఆర్ తెలంగాణ జాతిపిత, 60 ఏండ్ల గోస తీర్చిన ఉద్యమ కెరటం కేసీఆర్, 14 ఏండ్ల స్వరాష్ట్ర పోరాటం, 10 ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు అని అన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం అభివృద్ధి అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్ , మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, వద్దిరాజు గణేష్, మేకల బాబురావు, బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, గజ్జి శంకర్ , మనోజ్, శ్రీధర్, వినయ్, మెహమూద్ తదితరులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ.39 వేల ఆర్థిక సహాయం

**ఆత్మకూరు ప్రభాత వార్త ఫిబ్రవరి 17**



మండలంలోని నీరుకుళ్ళ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాగారపు సురేష్ ఇటీవల మృతి చెందడంతో, తోటి ఆటో డ్రైవర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ సభ్యులు అందరూ కలిసి మృతుని కుటుంబానికి రూ.39 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవడమే మా యూనియన్ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## మాజీ,ముఖ్యమంత్రి,కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా,పూజలు నిర్వహించిన అరూరి



**కాజిపేట్ ఫిబ్రవరి17(ప్రభాత వార్త)**

అమరణ దీక్షతో త్యాగాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్రా కారణజన్ముడు 10 ఏండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు బిఆర్ఎస్ పార్టీ, అధినేత, మాజీ, ముఖ్యమంత్రి, కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మెట్టుగుట్ట శ్రీ స్వయంభు మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్ లో వైబ్రాంట్ విద్యాసంస్థల విజయ దుందుబి

**ఫిబ్రవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్ సెషన్ 1 లో స్థానిక హనుమకొండలోని వైబ్రాంట్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. సచ్ కల్స 99.99 పర్సంటైల్, డి. హేమంత్ 99.94 పర్సం టైల్ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కోట రాజస్థాన్ విద్యాసంస్థ అయినటువంటి వైబ్రాంట్ అకాడమీ వరంగల్ మహానగరంలో స్థాపించి కోట ఫ్యాకల్టీ బోధన, కోట డైరెక్టర్ పర్యవేక్షణ లో తయారు చేయబడిన స్టడీ మెటీరియల్, మైక్రో షెడ్యూల్ తో కూడినటువంటి ప్రాక్టీస్ పేపర్స్, మరియు కోట ఫ్యాకల్టీస్ తో ప్రతి సబ్జెక్టు పై సందేహ నివృత్తి, తరగతులు రెగ్యులర్గా, వీకెండ్ ఎగ్జామ్స్, మెయిన్స్, మరియు అడ్వాన్స్డ్ నిర్వహించడం, ఏ విద్యార్థులకు లేనటువంటి విధంగా విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపకశక్తి కి యోగ, మెడిటేషన్ తరగతులు నిర్వహించి వారిని ఉన్నత స్థాయికి చేర్చడం వలన రెండు సంవత్సరాల క్లాస్ రూమ్ టీచింగ్ ఫలితంగా ఈ ఫలితాలు సాధించడం జరిగిందని అన్నారు. వీరితోపాటు పెద్దపల్లి చరణ్ తేజ్ 96.81 పర్సం టైల్, కొండమల్ల రామ్ చరణ్ 94.94 పర్సంటైల్ సోలెంక సిద్ధార్థ 94.35 పర్సం టైల్, జ్ఞాన శ్రీ 93.46 పర్సంటైల్ వెల్దండి సాయి చంద్ర 92.25 పర్సం టైల్ మరియు 48 మంది విద్యార్థులకు 90.00 పర్సం టైల్ పైగా సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శేషు కుమార్, వైబ్రేట్ అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ తూర్పు లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

## బిఆర్ఎస్ శ్రేణులు మధ్య కేక్ కట్ చేసిన బోయినపల్లి వినోద్ కుమార్,నన్నపునేని నరేందర్

**వరంగల్ సిటి ఫిబ్రవరి17 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ లు బిఆర్ఎస్ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలకు సిద్ధమై ఉద్యమాన్ని నడిపారని అన్నారు. లక్షలాది మంది తెలంగాణ బిడ్డల ఆకాంక్షలను నెరవేర్చిన కేసీఆర్ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. తెలంగాణ సాధన కోసం జైలు జీవితం, నిర్బంధాలు, అవమానాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చూపిన కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న నిందలు కేసీఆర్ కు ఓ లెక్క కాదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ నాయకత్వంలో అనేక చారిత్రక నిర్ణయాలు తీసుకున్నామని, తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్ కు మళ్లీ తెలంగాణ ను దొంగల నుండి ఏలా కాపాడాలో తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్జీలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆద్వర్యం లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటి ఫిబ్రవరి17 ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ పరిధిలోని కిలా వరంగల్ ప్రాంతానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను నాయుడు పంపు ఏరియా లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి కేసిఆర్ పై అభిమానం చాటుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. ఆయన నాయకత్వంలోనే తెలంగాణ ప్రజల కల నెరవేరిందని, రాష్ట్ర అభివృద్ధి దిశగా పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. బి జయశంకర్, ఐనవోలు మాజీ సర్పంచ్ సురేష్, వంగపురి సదానందం, యాడాల జగపతి, మేకల సూరన్న, కలకోట్ల క్రాంతి, జోరిక సదానందం, మైదం శేఖర్, మైదం ఎలీషా, ఉసిల్ల కిరణ్, ఎం. రాజు, గొల్లపెల్లి వీరస్వామి, గంపలపల్లి గోవర్ధన్, సోమన్న, కృష్ణ, ఒసిల్ల ప్రభాకర్, ఎం శ్రీను, ఒసిల్ల మహేష్, ఒసిల్ల రాకేష్, ఎండి గౌస్, వసుకుల ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హెచ్చరిక

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 17 ప్రభాత వార్త**



రాజకీయాల్లో విలువలు ఉండాలని, సంస్కారహీనంగా మాట్లాడటం తగదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీలోని ఎమ్.ఎమ్.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్ల స్థానిక ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌంటింగ్‌లో 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించి, ఆపై మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడం నీతిమాలిన చర్య అని ఆరూరి రమేష్ అభివర్ణించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అని నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, తాము సంస్కారంతోనే మౌనంగా ఉన్నామని స్పష్టం చేశారు. అభివృద్ధిపై సవాల్‌మున్సిపల్ ఎన్నికల్లో నేను బీజేపీ నుండి బి.ఆర్.ఎస్ లో జాయిన్ కాగానే గత్తర గత్తర అయిన సోయి మరిచి ఎం మాట్లాడాలో తెలియక మహిళలను అగౌరవ పరుస్తూ మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాపై రియల్ ఎస్టేట్, అవినీతి ఆరోపణలు చేసి, 420 హామీలు ఇచ్చి గెలిచావు. కానీ ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు అని ఎమ్మెల్యేపై మండిపడ్డారు. వర్ధన్నపేటలో తాను చేసిన అభివృద్ధి కనిపిస్తలేదా అని ప్రశ్నిస్తూ.. రూ. 28 కోట్లతో 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేయించిన జీవోను గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీకి రూ. 14 కోట్లు, కొనారెడ్డి చెరువు రింగ్ బండ్‌కు రూ. 14 కోట్లు కేటాయించి పనులు చేయించింది తానేనని పేర్కొన్నారు. వర్ధన్నపేట పట్టణంలో ప్రతి వార్డుకి 100 ఇండ్లను తెస్తే ఆ జీఓ ను మీ ప్రభుత్వం రాగానే తొలగించలేదా అని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు దాదాపు నియోజకవర్గ నికి 3500 ఇండ్లు తెచ్చి ప్రభుత్వ స్థలం ఉన్న పర్వతగిరి మండలం లోని చింతనెక్కొండ, సోమరం, ఐనవోలు మండలంలోని కక్కిరాలపల్లి, హసన్పర్తి మండలంలోని సిద్దాపూర్ గ్రామాలలో నిర్మించి గృహ ప్రవేశాలు చేశామని, ఖిల వరంగల్ లోని తిమ్మాపూర్ లో ఇప్పటికి నిర్మించిన 300 డబుల్ బెడ్రూం ఇండ్లు అలాగే ఉన్నాయని గుర్తు చేశారు. కొనారెడ్డి చెరువు తెగడానికి కారణం కాంగ్రెస్ నాయకుడు శేఖర్ రావు కాదా అని ప్రశ్నించారు. ఇసుక దందాలో ఎమ్మెల్యే అనుచరులు పేదల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, అందుకు సంబంధించిన ఆడియోలు కూడా లీక్ అయ్యాయని గుర్తు చేశారు. పర్వతగిరి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అనిల్ రావు అసైన్డ్ భూములు కబ్జా చేస్తే నా వద్దకు ఫిర్యాదులు వచ్చిన నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పట్టించుకోలే అది నా సంస్కారం. నేడు కాంట్రాక్టర్లు రావడానికి భయపడుతున్నారు ఎందుకో మీకు తెలియదా అని ప్రశ్నించారు. నేను స్వయంగా రైతు బిడ్డను, స్వయంకృషితో కాంట్రాక్టర్ గా 1991 లోనే ఎదిగి వ్యాపారాలు చేసి సంపాదించిన డబ్బును రాజకీయాల్లో ఖర్చు చేశాను. నా తండ్రి అరూరి గట్టుమల్లు పేరు మీద ఎంతోమందికి ఉచిత కోచింగ్ ఇప్పించాను. అంతే తప్ప ఎలాంటి ప్రజా సొమ్మును దుర్వినియోగం చేయలేదని అన్నారు. మీరు అంతకు ముందు పోలీస్ మీ జీతం 1లక్షో లేక 2లక్షల్లో ఉండొచ్చు కానీ ఎమ్మెల్యే గా గెలువగానే డి కన్వెన్షన్ ఎదురుగా 8 కోట్లతో గెస్ట్ హౌస్ కొనుగోలు చేశావని ప్రజలు అంటున్నారు అంత డబ్బు ఎక్కడిదో చెప్పాల్సిన అవసరం ఉంది. నువ్వు ఎంత విమర్శిస్తే నేను అంతకు అంత విమర్శిస్తా ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోవాలి, లేకపోతే ధీటైన సమాధానం ఇస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భిక్షపతి, కౌన్సిలర్లు గుజ్జ వీర రాఘవరావు, కుమారస్వామి, అరుణ, సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు గొదుమల మధు తదితరులు పాల్గొన్నారు.




# గీసుగొండ మండల యువతకు ఉపాధి కల్పన

**గీసుగొండ ప్రభాతవార్త**



గీసుగొండ మండలంలోని యువతియువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా నాయకులు రడం భరత్ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో ఉన్న (కిటెక్స్ గార్మెంట్స్) కంపెనీ ఎండి మనోజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించే అంశంపై విస్తృతంగా చర్చించారు. గీసుగొండ మండల యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రడం భరత్ విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన "కిటెక్స్ గార్మెంట్స్" ఎండి . మనోజ్ కుమార్ సంస్థలో అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంస్థ విస్తరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సమావేశం మండల యువతలో ఆశలు రేకెత్తడం తో పాటు, అభివృద్ధికి కీలకమైన ఖినాందిగాఖి భావిస్తున్నారు.

# బ్రిడ్జి పనులు చేపట్టాలని ప్రజావాణిలో దరఖాస్తు

## ఆదార్శనగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు

**వరంగల్ సిటి ఫిబ్రవరి17 ప్రభాతవార్త**

ఆదార్శనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జాన్ పీరీల్ ఆదర్శనగర్ ప్రాంతంలో పెద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాన్ పీరీల్ వద్ద ప్రస్తుతం అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అయితే హనుమాన్ గుడి ప్రక్కన 30 అడుగుల వెడల్పుతో పెద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం అందజేసి బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయం పై వరంగల్ లోని సంబంధిత అధికారుల ను, ప్రజావాణి లో విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేదని విన్నవించారు. ఈ విషయంపై రాష్ట్ర నోడల్ అధికారి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గోపగాని శంకర్, ప్రధాన కార్యదర్శి షేక్ మాషుక్, గౌరవ అధ్యక్షుడు ఎం.డి. జానీ, రావుల యాదగిరి, హిమయతుల్లా, మాజీ ఎంపీటీసీ షామీమ్ బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. తాజొద్దీన్, సలహాదారులు మునగ శ్రీనివాస్ రావు, కోశాధికారి ఎం.డి. మషుక్ అలీ, రబ్బానీ, రహ్మత్, శ్రీను, మాసుద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ పద్ధతిలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక..!

- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కడకంచి బాలమణి
- వైస్ చైర్మన్‌గా భూష పర్వతాలు
- ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఓటువినియోగించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ఉత్కంఠభరితంగా సాగి చివరకు లాటరీ పద్ధతిలో ముగిసిందని ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ తెలిపారు. ఈనెల 16న సోమవారం 30వార్డులకు సంబంధించి ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం కాగా, చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక మంగళవారంకు వాయిదాపడింది. మున్సిపాలిటీ కార్యాలయం హాల్‌లో మంగళవారం చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపిక ప్రక్రియను పీఓ, ఆర్డీవో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున కౌన్సిలర్‌గా ఎన్నికైన కడకంచి బాలమణి చైర్‌పర్సన్‌గా మారబోయిన పాండు సభ్యుడు ప్రతిపాదించగా పాముకుంట్ల ప్రసాద్‌కుమార్ అభ్యర్థిని బలపరిచారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ తరుపున చైర్మన్‌గా గోపగాని సుగుణాకర్‌ను ఉడుగుల కిష్టయ్య ప్రతిపాదించగా గున్నగంటి వెన్నెల బలపరిచారు. అలాగే చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎంపికకు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా ఆర్డీవో కోరగా, కాంగ్రెస్ పార్టీ నుంచి 12మంది సభ్యులు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఒక సీపీఐ పార్టీ అభ్యర్థి, ఎక్స్‌అఫిషియో కింద భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి చేతులెత్తగా 16మంది సభ్యులు అయ్యారు. అలాగే బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన 13మంది సభ్యులు, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎక్స్ అఫిషియో కింద చేతులెత్తగా 16మంది సభ్యులు అయ్యారు. రెండు పార్టీలకు సరిసమానంగా ఓటింగ్ పోల్ కావడంతో ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఇరుపార్టీల సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కడకంచి బాలమణి లక్కీ డ్రా ద్వారా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. లాటరీలో బాలమణి పేరు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తంచేశాయి.

**- వైస్ చైర్మన్‌గా భూష పర్వతాలు..:**

అదేవిధంగా జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా 23వ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారు భూష పర్వతాలు ఎన్నికయ్యారు. ఈ పదవికి కూడా సమాన ఓట్లు రావడంతో లక్కీ డ్రా నిర్వహించగా భూష పర్వతాలు విజయం సాధించారు. ఈ ఎన్నికలతో జనగామ మున్సిపాలిటీలో అధికార-ప్రతిపక్షాల మధ్య సమతౌల్య పరిస్థితి నెలకొంది. చైర్‌పర్సన్ పదవి కాంగ్రెస్‌కు దక్కగా, వైస్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ మద్దతుదారునికి దక్కడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల అనంతరం భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కొత్త పాలకవర్గం పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారిస్తామని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా, వైస్‌చైర్మన్‌గా ప్రకటించి వారిచే ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపీరాం ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువీకరణ పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా ఆర్డీవో గోపీరాం మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎంపిక పారదర్శకంగా సజావుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.












## ఓటువేయకుండా అడ్డుకున్న వారిపై చర్య తీసుకోవాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

దళిత మహిళపట్ల కాంగ్రెస్‌పార్టీకి చెందిన కౌన్సిలర్లు వ్యవహరించిన తీరుపట్ల బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఖండించారు. మంగళవారం జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 8వ వార్డునుంచి గెలుపొందిన సందుపట్ల మంజుల అనే ఒక దళిత మహిళ కౌన్సిలర్‌పట్ల దురుసుగా వ్యవహరించడంతోపాటు అధికారుల సమక్షంలో ఓటింగ్‌లో చేతులెత్తే సమయంలో చేయి ఎత్తకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన చెంచారపు కరుణాకర్‌రెడ్డి అనే కౌన్సిలర్‌తోపాటు కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలిపిన కౌన్సిలర్ మారబోయిన పాండు ఇరువురు కూడా వ్యవహరించిన తీరును వారు ఖండించారు. ఈసందర్భంగా వారు ఇద్దరిపై కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్‌పార్టీకి మద్దతు ఇవ్వాలని చూసిన ఓ దళిత మహిళ ఓటు వేయకుండా దాడికి పాల్పడిన వారి సభ్యత్వాన్ని రద్దుచేయాలని, ఇద్దరిపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కింద కేసునమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. అధికారుల ముందే ఓటువేయకుండా అడ్డుకున్న వారిపై చర్య తీసుకోకపోవడం విడ్డూరమని, అధికారులు చోద్యం చూడడంతోపాటు పోలీసులు వారికి మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. ఓటువేయకుండా అడ్డుకున్న ఈ ఎన్నికను రద్దుచేయాలని కోరారు. మహిళా కౌన్సిలర్ సందుపట్ల మంజుల ఓటువేయకుండా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవోకు, డీసీపీతోపాటు ఎస్‌హెచ్‌ఓకు వినతిపత్రం అందచేశారు. వారిపై చర్యలు తీసుకోకుంటే దళితసంఘాలచే ఆందోళనలు నిర్వహిస్తామని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్‌పార్టీకి చెందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీచేసిన డీఏఓ

*తరిగొప్పుల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారిణి అంబికాసోని మండల వ్యవసాయ అధికారి విక్రమ్ మనోహిత్‌తో కలిసి తనిఖీ చేశారు. రైతులకు ఈ పోస్ యంత్రాలద్వారానే ఎరువులు విక్రయించాలని, ఎప్పటికప్పుడు ఈపోస్ మిషన్‌లో వివరాలు నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. అనంతరం మండలంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏఈఓ లకు సూచించారు. ఈ పార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధార్‌తో అనుసంధానమై , భూమి యాజమాన్యం, పంట వివరాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి, సబ్సిడీ మొదలగునవి రైతులకు సులభతరం అవుతుందని, 18వ తేదీ నుండి 25వ తారీఖు వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేస్తామని, దీనిని రైతులందరు వినియోగించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, ఆధార్‌కు అనుసంధానం చేసిన ఫోన్‌తీసుకొని ఆయా గ్రామాల ఏఈఓలను సంప్రదించాలని కోరారు.



# జనగామ వార్త

## చౌడారం కేజీబీవీలో నైట్‌వాచ్ ఉమెన్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఆహ్వానం

*జనగామ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

జనగామ మండలం చౌడారం గ్రామంలోని (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో నైట్‌వాచ్ ఉమెన్ పోస్టుతోపాటు అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వేతనం రూ.9,750 ఉంటుందని, జనగామ మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు ఈనెల 20వ తేదీ సాయంత్రం 4గంటల లోపు పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9010931250 / 7569087633 / 9705270551 నంబర్లను సంప్రదించాలని సూచించారు.



## వైభవంగా ముగిసిన అన్నపూజ

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా చీటకోడూరులోని శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి దేవాలయములో ప్రతీ సంవత్సరం మహా శివరాత్రి కళ్యాణం అనంతరం ఆనవాయితీగా నిర్వహించే మహా అన్నపూజ కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్దలతో శివ భక్తుల సమక్షంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి లింగస్వరూపాన్ని ప్రసాదంగా భావించే అన్నం (వరి అన్నం)తో పూర్తిగా అభిషేకించి మంగళహారతులు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించడం ఆనవాయితీ. పూర్తి అన్నంతో అభిషేకించి కప్పబడిన ఆలింగ స్వరూపాన్ని ఎంతో భక్తిశ్రద్దలతో దర్శనం చేసుకుని అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించడం ఎంతోసంతోషాన్ని మహాశివుని అనుగ్రహం పొందినట్లు భక్తులు ఆనంద పరవశితులయ్యారు.





## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రఘునాథపల్లి మండలంలోని ఆంధ్ర తండాలో సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

**దుగ్గొండి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన రడం సారయ్య మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని కుమారులు రడం సదానందం, రడం శ్రీనివాస్, రడం రాంబాబులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో పెండెం రామానంద్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, రొట్టె రమేష్, పార్వతమ్మ, సొడారపు బాలయ్యలు ఉన్నారు. కాగా మృతుడి కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో కాట్ల భద్రయ్య, పొన్నం మొగిళి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, నల్ల మనోహర్‌రెడ్డి, తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, రాయిడి రవీందర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ తదితరులు ఉన్నారు. కాగా ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో బండారి ప్రకాష్, కొలిపాక సుభాకర్, సంకటి రజినీకర్, కొలిపాక రాజులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేళం

**నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

నేడు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేళం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఆర్.నరేష్‌రెడ్డి తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుందన్నారు. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు, జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ కార్యకర్త మృతి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



అనారోగ్యంతో అంగన్వాడీ కార్యకర్త మృతి చెందిన సంఘటన స్థానిక మగ్దుంపురంలో మంగళవారం ఉదయం నెలకొంది. గ్రామానికి చెందిన చీకటి భాగ్యవతి(50) అనే అంగన్వాడీ కార్యకర్త కొద్ది నెలలుగా అనారోగ్యానికి గురైందన్నారు. వైద్య చికిత్స పొందిన నయం కాలేదు అన్నారు ఈ క్రమంలో ఆరోగ్య విషయం మంచి మృతి చెందారన్నారు మృతు మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా ఈమె మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు తోటి అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి ఆమె మృతదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కోతుల దాడిలో వృద్ధురాలకు గాయాలు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

కోతుల దాడిలో ఓ వృద్ధురాలకు తీవ్ర గాయాలై చేయి విరిగిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పులి మల్లికాంబ అనే వృద్ధురాలు తన ఇంట్లో మంచంలో నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడిన వానరములు (కోతులు) ఇంట్లో సామాగ్రిని చిందరవందర చేయడంతో పాటు ఆ వృద్ధురాల పై దాడి చేసే ప్రయత్నంలో వృద్ధురాలు కింద పడిపోవడంతో చేయి విరిగింది బాధితురాలు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ మండల కేంద్రం వాసులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు కోతుల నివారణ చర్యలు చేపట్టి వాటిని అడవిలో వదిలివేయాలని అదేవిధంగా కోతుల బారి నుండి తమను రక్షించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

## మృతుడి కుటుంబానికి భరోసా

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన శ్రీ రామోజీ ఉపేంద్ర చారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడ. విషయం తెలుసుకున్న కృష్ణ చైతన్య రెడ్డి వారి కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామంలో వార్డు సభ్యులు,గోడిశాల భవానీ సురేందర్, మూడు రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ ఉప్పునూతల రాజు కేతుడి జయపాల్ రెడ్డి లక్క కుమారస్వామి కట్టయ్య రాజిరెడ్డి ఎడ్ల మల్లయ్య గుగులోతు రాజేందర్ మారెళ్ళ సంజీవ రమేషు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



ఖాళీగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు స్థానిక పోస్ట్ ఆఫీస్ లో రిజిస్టర్ పోస్ట్ ద్వారా వినతి పత్రాన్ని పంపించినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టి సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉన్నత విద్యలు అభ్యసించిన నిరుద్యోగ యువతీ యువకులు నిరాశ నిస్పృహాలకు లోన్ అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగ ఖాళీలు పేరుకుపోతున్నాయని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి బ్యాక్లాగ్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కి నివేదించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి ఎస్సీ ఎస్టీ విద్యావంతులకు ప్రభుత్వ కలుగును కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం. లావుడియా మొగిలి నాయక్ బండారి ప్రభాకర్ గుగులోతు రాము నాయక్ చిరంజీవి యుగంధర్ రత్నాకర్ శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డు కౌన్సిలర్‌ని సన్మానించిన జమాలేబహార్ దర్గా కమిటి

**నర్సంపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



నర్సంపేట మున్సిపాలిటీలో ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎలక్షన్‌లో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన సలావుద్దీన్ అయుబ్ ఖాన్ గెలుపొందారు. ఫిబ్రవరి 16 సోమవారం మున్సిపాలిటీ ఆవరణంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం నర్సంపేటలోని జమాలే బహార్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో అయుబ్ ఖాన్‌ని ఘనంగా సన్మానించారు. ముస్లిం మైనారిటీకి టికెట్ ఇచ్చినందుకు గెలిపించినందుకు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి, జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జా మసూద్ అలీ బేగ్‌కి, కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు 17వ వార్డు ప్రజలకు దర్గా కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన అయుబ్ ఖాన్ ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలు, పనులు చేయాలని, ప్రజల అభివృద్ధికి తోడ్పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమాలే బహార్ దర్గా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్, ముర్షద్, హాజీ పాషా, ఖలీల్, జలీల్ , రషీద్,యాకుబ్, జాహేద్, ఖాదర్ ముస్తఫా, అఖిల్, జానీ, సమీర్, మోలానా షాహిద్ రజ,రాయన్ రజ, మహబూబ్ ,అంకుష్, జావీద్, అక్బర్, ఇమ్రాన్,రియాజ్ ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల ఐక్యమత్యంతో అభివృద్ధిలో ముందుకు సాగాలి

**-సర్పంచ్ దాసరి రమేష్**

**ఖానాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**




గ్రామస్తుల సహకారం, ఐక్యమత్యంతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. మంగళవారం గంగాదేవిపల్లి వేదికగా ఖానాపురం, నర్సంపేట, దుగ్గొండి, రాయపర్తి మండలాలకు చెందిన సర్పంచ్లకు శిక్షణ తరగతుల సమావేశాన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేయగా సర్పంచ్ల అవగాహన సదస్సులో మాట్లాడుతూ గ్రామంలో మనతోనే మార్పు రావాలని గ్రామస్తులందరినీ నమ్మకంతో, ఐక్యమత్యంతో ముందుకు నడిపించాలని అన్నారు. నూతన సర్పంచుల ముందు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని ప్రధాన కర్తవ్యంగా భావించి గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. గ్రామ వేదికగా ఆర్థిక వనరులు సమకూరేల కొత్త ఆలోచనలకు ఆవిష్కృతం చేయాలని దీనికి గ్రామస్తుల సహకారం తీసుకోవాలని అన్నారు.

## బాల్యవివాహాలు చట్టరిత్య నేరం

**ఖానాపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు సహకరించాలని బాల్య వివాహాలు చట్టరిత్య నేరమని తహసీల్దార్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నుండి మంగళవారం బాల్యవివాహాలు జరుపద్దనే ప్రచార రథంను ఎంపిడివో అద్వేత, ఎస్ఐ రఘుపతిలు జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలను జరిపితే మాతృ మరణాలతో పాటు, శిశు మరణాలు సంబవిస్తాయని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలు జరిపినట్లయితే సమాచారాన్ని అందించాలని అన్నారు. గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ను బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఎన్‌జీవో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శిరీష, ప్రభాకర్, ప్రశాంతి, కల్పన, గాయత్రి, మండల సమాఖ్య అధ్యక్షురాలు తూటి ప్రభావతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కేసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బాణసంచా పేల్చారు. కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. బి ఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని , కెసిఆర్ మళ్లీ సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ని విద్యార్థినిలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు,యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షులు మురహరి తిరుపతి, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఒదెలు, రామచంద్రపురం సర్పంచ్ గాజె హేమలత అశోక్, టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్, భావుసింగ్ పల్లి మాజీ సర్పంచ్ దామర బోయిన నారాయణరావు, సీనియర్ నాయకుడు చింతల రమేష్, నాయకులు పాండ్రాల వీరస్వామి, జెట్టి కుమార్, కొడారి రవి, శ్రీను, కిరణ్, రాజేందర్, సాదా మల్లయ్య, నోముల నాగరాజ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, రవి,వీరారెడ్డి, జీబు, శ్రీను, రాజు, క్యాతం రమేష్, పర్లపెల్లి భద్రయ్య, చందు, చిలుముల రమణాచారి, మూసాపురి రవీందర్, దుర్గాప్రసాద్, నేపాలి రాజేష్, పుట్టపాక నరసింహ, గుర్రం సుశ్రుతు, పాల్గొన్నారు.

## ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీవోకు వినతిపత్రం

**చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త;**



మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల వ్యాన్ల ఫిట్ నెస్ అనేక అనుమానాలు ఉన్నాయని , వ్యాన్ల ఫిట్ నెస్ లను తిరిగి పరీక్షి ంచాలని కోరుతూ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ మంగళవారం ఆర్టీవో కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని చల్లగరిగా గ్రామంలో ఉన్న రైసింగ్ సన్ పాఠశాలకు చెందిన వ్యాన్ ఇటీవల షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన నేపథ్యంలో వ్యాన్ ల ఫిట్ నెస్ పై విద్యార్థుల తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల ప్రాణాలను కాపాడేందుకు వ్యాన్ల ఫిట్ నెస్ పై తిరిగి పునః పరిశీలన చేయాలని వినతిపత్రంలో సురేష్ కోరారు.

## వేసవిలో విద్యుత్ కొరత రాకుండా చర్యలు చేపట్టాలి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



విద్యుత్ వినియోగదాలకు వేసవిలో ఎటువంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ టి మధుసూదన్ అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి సర్కిల్ సమీక్ష సమావేశం నిర్వహించగా డి ఈ ఏ డి ఈ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ రూపొందించు కోవాలని ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని మసీదులలో దర్గాలలో నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించాలని అధికారులను ఆదేశించడం జరిగింది ఈ సమావేశంలో ఎస్ ఈ మల్చూర్ , డి ఈ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతీరావు, మాజీ జడ్పీటిసి జోరుక సదయ్య, నాయకులు చదువు అన్నారెడ్డి, కోడారి రమేష్, శ్యాంసుందర్రెడ్డి, గాలి చంద్రమోళి, రమేష్ ముడుపు రవి, తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాలకు అండగా నిలిచిన నేత కేసీఆర్


### ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మాజీ సీఎం కేసీఆర్ అండగా నిలిచి ఆదర్శ ప్రాయుడుగా నిలిచారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ 72వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్ని కేక్ కట్ చేసి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విదంగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల వేంకటేశ్వర్లు ఇచ్చిన మాట ప్రకారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఒక్క సంవత్సరం ఉచితంగా డిష్ కనెక్షన్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇది న్యాయ సమర్థమైంది ధర్మమైనటువంటి కోరిక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడమేనని, సబండ వర్గాలను ఏకతాటిపై తీసుకువచ్చి రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నేడు ప్రతిపక్ష నాయకుడిగా మన నాయకుడు కొనసాగుతున్న విషయం మన అందరికి తెలుసు. చాలా మంది నాయకులు వస్తుంటారు కానీ అందరికంటే భిన్నంగా ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రజల యొక్క హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి కేసీఆర్ గారు. ముఖ్యంగా మన ఇంట్లో ఆడపిల్లలు నీళ్ల కొరకు సుదూర ప్రాంతాలకు పోయి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండకూడదు అని ప్రతి ఇంటిలో స్వచ్ఛమైనటువంటి గోదావరి, కృష్ణా జలాలు ఇవ్వాలనే సంకల్పంతోటి చేపట్టినటువంటి కార్యక్రమమే మిషన్ భగీరథ కార్యక్రమం. నేడు హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఈరోజు మన రాష్ట్రానికి చెందిన వాళ్లే కాదు భారతదేశం నుంచి వచ్చిన అనేక మంది వ్యక్తులు ఇక్కడ ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఉపాధి పొందుతూ స్థిరపడ్డారు.హైదరాబాద్ నగరం ఈరోజు బాగా అభివృద్ధి చెందుతున్నటువంటి నగరాలతో పోటీపడే స్థాయికి వచ్చింది. అంతేకాదు ముఖ్యంగా రైతుల గురించి చాలా రాజకీయ పార్టీలు మాటలు చెప్పినయి కానీ ఎవరు కూడా చేయని విధంగా మొట్టమొదటిసారిగా రైతు నాయకుడిగా ఉన్నటువంటి కేసీఆర్ గారు ఏ నాయకుడు విన్నవించకుండానే, ఆయనే ఒక్క రైతుగా అలోచించి ఎకరానికి పదివేల రూపాయల రైతుబంధు ఇచ్చి రైతుల పాలిట రైతు బాంధవుడయ్యాడు.వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రెండు వేల పెన్షన్ ఇచ్చి పెద్దకొడుకు అయ్యాడు. ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్మ రూ. 100016/ఇచ్చి మేనమామ అయిండు. చరిత్రలో నిలిచిపోయే పరిపాలన చేసి ప్రజల మనస్సు గెలుచుకున్న కేసీఆర్ గారికి ఆ భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని, ఆయన పరిపాలనలో తెలంగాణ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు ప్రజల తరుపున కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



## 21 నుండి పత్తి కొనుగోళ్ల బంద్

### జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి

**చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 21 నుండి సిసిఐ మద్దతు ధర పత్తి కొనుగోలు పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు .భూపాలపల్లి జిల్లాలోని పత్తి రైతులందరూ, ఇప్పటి వరకు పత్తిని అమ్ముకోకుండా ఉన్న రైతులు ఎవరైనా 20.02.2026 లోగా అందుబాటులో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రానికి కాపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుక్ చేసుకొని విక్రయించు కోవాల్సిందిగాజిల్లా మార్కెటింగ్ అధికారి అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన రౌతు రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, ఓదార్చారు. అనంతరం రాజయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, 12వ వార్డు సభ్యుడు శనిగరపు మొగిలి, గౌడ సంఘం డైరెక్టర్ బుర్ర రాజకుమార్, నాయకులు బుర్ర సురేష్, గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన రౌతు రాజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, 9వ వార్డు సభ్యురాలు మైదం శ్రావ్యా శ్రీకాంత్, నాయకుడు వల్లాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని నిరుద్యోగ యువకులకు ఈనెల 20వ తేదీన జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేలా నిర్వహించనున్నట్లు జయశంకర్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి అరూరి శ్యామల తెలిపారు.. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ భూపాలపల్లి జిల్లా లో పని చేయుటకు ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించబడును అభ్యర్థుల వయసు 18 నుండి 35 సం++ రాలు గల నిరుద్యోగ యువకులు అర్హులు పూర్తి వివరములు.అర్హత, ఆసక్తి గల యువకులు విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార కార్డ్, పాన్ కార్డ్ మరియు బ్యాంక్ పాస్ బుక్, డ్రైవింగ్ లైసెన్సు జిరాక్స్ కాపీలతో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జయశంకర్ భూపాలపల్లి నందు ఈనెల 20వ తేదీన ఉదయం 11.00 లకు జరుగు జాబ్ మేళ కు హాజరు కావాల్సిందిగా కోరుతున్నారు మరిన్ని వివరాలకు సెల్ నెం 9701078288 లో సంప్రదించగలరని ఉపాధి కల్పనాధికారి ఆరూరి శ్యామల తెలిపారు.

# స్మశానవాటికలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**బయ్యారం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు బయ్యారం మండలకేంద్రంలోని స్మశానవాటికలో సీసీరోడ్ల నిర్మాణం, పూజా కార్యక్రమాల కోసం ప్లాట్‌ఫామ్ నిర్మాణం, సోలార్ లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్మశానవాటికలో నూతన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు దశలవారిగా అమలు చేస్తున్నామని లింగమంతుల గుడి నుండి తహశీల్దారు కార్యాలయం వరకు అలాగే వెంకట్రాంపురం వైపు నూతన రోడ్ల నిర్మాణం పూర్తి చేయగా ఆ పనుల్లో మిగిలిన నిధులు, ఎమ్మెల్యే, ఎంపి నిధులతో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ప్రారంభించినట్లు వివరించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. బయ్యారం మండలకేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంపి, ఎమ్మెల్యే నిధులతోనే జరుగుతున్నాయని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు వాస్తవాలను గ్రహించాలని కోరారు. బయ్యారం మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్నారు. తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సూరం సుధాకర్‌రెడ్డి, తిరుమల చంద్రారెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య, వెంకటపతి, మధు, కళింగరెడ్డి, సంపత్, శ్రీనివాస్, సుమన్, సుధాకర్ రెడ్డి, నిర్మలరెడ్డి, సూరం రవీందర్ రెడ్డి, కాంట్రాక్టర్ నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల్లారా ఖబర్ధార్

**-సప్తసముద్రాలు దాటినా వదిలిపెట్టం**

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి అరెస్ట్ హేయమైన చర్య**

**-నిరసన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎర్రబెల్లి అరెస్ట్‌ను నిరసిస్తూ మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన ఎన్నిక పోలీసులను అడ్డుపెట్టి దౌర్జన్యంగా నిర్వహించారని మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అనే విధంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఇష్టానురీతిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఇటీవల మానుకోటలో కూడా అదే రీతిలో వ్యవహరించి స్వతంత్ర్య అభ్యర్థులను ఎత్తుకెళ్లి స్వతంత్ర అభ్యర్థికి చైర్మన్ పదవి ఇవ్వడం సిగ్గుచేటని అసలు మానుకోటలో కాంగ్రెస్ పార్టీ ఉందా లేదా అని ప్రశ్నించారు. పోలీసులు మీరు అంటే మాకు గౌరవం చట్టం తన పని తాను చేసుకోవాలని కాంగ్రెస్ వారికి బానిసలుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. అరెస్ట్ చేసిన ఎర్రబెల్లిని తక్షణమే విడుదల చేయాలని, మున్సిపల్ ఎన్నికలను న్యాయబద్దంగా నిర్వహించాలని డిమండ్ చేశారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామదండు ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాదం

**గార్ల,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

శ్రీరామ దండు 108కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ సీతారామాలయం, పుట్టకోట బజరులోని శ్రీ కోదండ సీతా రామచంద్ర స్వామి ఆలయం, తూర్పు ఆంజనేయస్వామి ఆలయం ప్రాంతాలలో భక్తులకు అమావాస్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీరామదండు 108కమిటీ ఆధ్వర్యంలో21వ నెల అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అందుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులు కట్టా రమేష్, కొదుమూరు రాకేష్, ఒబిలిశెట్టి లక్ష్మి నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లికి నిరాకరించిందని మహిళపై పెట్రోల్‌తో నిప్పంటించిన వ్యక్తి

**-కాలిన గాయాలతో ఆసుపత్రులకు తరలింపు**

**-కేసు నమోదు చేసిన సీఐ మహేందర్ రెడ్డి**

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



అక్రమ సంబంధం పెట్టుకొని పెళ్లికి నిరాకరించిందని మహిళను హత్య చేయుటకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని గూడూరు మండలానికి చెందిన ఒక మహిళ తన భర్తతో మనస్పర్ధల వలన ఇద్దరు కొడుకులను హాస్టల్‌లో ఉంచి చదవిస్తూ తాను మహబూబాబాద్ లోని ప్రగతి నగర్ కాలనీలో నివాసం ఉంటూ స్థానిక వైఎస్సార్ జంక్షన్‌లో కుంట అంజయ్య షాప్ ముందు కూరగాయల బండి పెట్టుకొని జీవిస్తుంది. ఆ క్రమంలో కుంట అంజయ్య సదరు మహిళతో సాన్నిహిత్యం పెంచుకొని తనను పెళ్లి చేసుకోవాలని వేదిస్తూండడంతో సదరు మహిళ తనకు గతంలో వివాహం అయి భర్త ఉన్నాడని పెళ్లికి నిరాకరించడంతో కుంట అంజయ్య తనను పెళ్లి చేసుకోకపోతే చంపుతానని బెదిరిస్తుండగా సదరు మహిళ కూరగాయాల వ్యాపారం బంద్ చేసి రెండు నెలల క్రితం హైద్రాబాద్ వెళ్లింది. ఇటీవల మేడారం జాతరకు వెళ్లుటకు మానుకోటకు వచ్చి తన తల్లిగారి ఇంటి వద్ద ఒంటరిగా ఉండగా విషయం తెలుసుకున్న కుంట అంజయ్య పెట్రోల్ తీసుకొని మహిళ వద్దకు వెళ్లి తనను పెళ్లి చేసుకోవాలనగా నిరాకరించడంతో తనతో తీసుకొచ్చిన పెట్రోల్‌ను మహిళపై పోసి చంపుటకు ప్రయత్నించగా ఆ క్రమంలో సదరు మహిళ, కుంట అంజయ్య శరీరం కాలిపోవడంతో చుట్టుప్రక్కల వారు చూసి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సదరు మహిళ తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

## మానుకోటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి రాష్ట్ర ప్రజలను కాపాడాలని కోరారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా కురవి వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు అండగా ఉంటామన్నారు. కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను జిల్లా అంతటా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయ్యారంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బయ్యారం, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టిన రోజు వేడుకలు బయ్యారం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, కల్పనాసునీల్‌నాయక్, గంట రాము, బానోత్ మురళి కృష్ణ, గంగుల సత్యనారాయణ, నీలారపు సంపత్, జర్పుల శ్రీను, కీర్తి ఉదయ్, ఆంగోత్ శ్రీకాంత్, ఏనుగుల ఐలయ్య, కేస సందీప్, చందు సందీప్, యాకయ్య తదితరులు కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకునిగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. రామాలయంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

## బంజారాల సన్మార్గ స్ఫూర్తిదాత సేవాలాల్ మహారాజ్

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



బంజారాల సన్మార్గ స్ఫూర్తిదాత సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని గిరిజన సామాజిక చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని భవాని నగర్ ప్రభుత్వ పాఠశాలలో నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారిని ఆదుకోవాలని, దారి తెలియిన వారికి సక్రమ మార్గంలో ప్రయాణించేలా సేవలందించాలని, సత్యాన్ని పలుకాలని, అహింసా మార్గంలో పయనించాలని, నీతి, నిజాయితి, నిబద్ధత ఉండాలని, యావ్ బంజారా జాతికి సందేశం ఇచ్చిన గొప్ప తాత్విక వేత్త సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. సేవాలాల్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బంజారాల విముక్తి కోసం, వారి హక్కుల కోసం పోరాడి ఆదుకోవాలని కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం సిరి నాయక్, గిరిజన హక్కుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ బోడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయ బృందం కవిత, శోభారాణి, చంద్రం, కవిత, భూక్య లక్ష్మి, లకావత్ పద్మ, ఉప్పలయ్య, దేవి, వెంకట్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టిజి సెట్ హాల్ టికెట్లు విడుదల

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

తెలంగాణ గురుకులం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షకు సంబందించిన హాల్ టికెట్‌లు విడుదలైనట్లు జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ అధికారి జి.జయశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. 2026-27 అకాడమిక్ సంవత్సరానికి సంబందించి ఐదు నుండి తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు గురుకుల సెంటర్లలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 14కేంద్రాలలో 5352మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు జీరాక్స్, బ్లూ/బ్లాక్ బాల్‌పాయింట్ పెన్, వాటన్ బాటిల్, పరీక్ష పాడ్ వెంట తీసుకరావాలని సూచించారు.

## కెసిఆర్ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

### టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్

*నరసింహుల పేట ఫిబ్రవరి 17 ప్రభాతవార్త*

కెసిఆర్ పాలన కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. మంగళవారం మండల



కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి పాలనలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలను విస్మరించాలన్నారు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు విసుకు చెంది కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధీర్ రెడ్డి బిక్షం రెడ్డి సర్పంచులు బాలు నాయక్ నరేష్ గుజి వీరస్వామి లింగమల్లు బండి రమేష్ లకుపతి రవికుమార్ వంశీ శ్రీ పాల్ వెంకన్న వెంకటేశ్వర్లు నరసయ్య దామోదర్ మధు లింగయ్య సురేష్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేటలో ఉద్రిక్తత

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అక్రమ అరెస్టును ఆపాలని అడ్డుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

*నర్సింహులపేట,ఫిబ్రవరి17 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తొర్రూరులో అరెస్టు చేసి మహబూబాబాద్ జిల్లాకు తరలిస్తుండగా



మార్గమధ్యంలో నర్సింహులపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తుండగా అక్కడ ఉన్న బిఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా పోలీస్ వాహనాన్ని అడ్డుకొని వాహనం ముందు కూర్చుని రోడ్డుపై నిరసన తెలిపారు.అక్రమ అరెస్టులను ఖండిస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,ప్రధాన కార్యదర్శి కుంభం సుధీర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు బండి రమేష్,లఘుపతి,జగదీశ్వర్,బిక్షం రెడ్డి మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## యజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు ఏవో వినయ్ కుమార్

*నరసింహుల పేట ఫిబ్రవరి 17 ప్రభాత వార్త*


పంటల సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే యజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పాండ్యా తండా లోక్యతండ గ్రామాలలో రైతులు సాగుచేసిన వరి మొక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం వరి పంటలో కాండం తొలిచిపురుగు దోమ ఆకు ముడత పురుగు అధికంగా ఉందని వీటి నివారణకు రైతులు సంబంధిత మందులను పిచికారు చేయాలని రైతులకు సూచించారు ఈ పంట పరిశీలన కార్యక్రమంలో రైతులు లఘుపతి రెడ్యా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం పాత్ర కీలకం ఎంపీడీవో రాధి

*నరసింహుల పేట ఫిబ్రవరి 17 ప్రభాత వార్త*

గ్రామ అభివృద్ధిలో పాలకవర్గం పాత్ర చాలా కీలకమని ఎంపీడీవో రాధిక వార్డు సభ్యులకు సూచించారు మంగళవారం మండలంలోని జయపురం



రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గానికి గ్రామ అభివృద్ధిలో నిధులు విధులు పంచాయతీరాజ్ పాలనపై ఐదు రోజులు శిక్షణా తరగతులు అందించడం జరుగుతుందని మొత్తం మండలంలో 22 గ్రామ పంచాయతీలకు గాను 194 మంది వార్డు సభ్యులు ఉన్నారని వీరికి దశలవారీగా నేటి నుండి 21వ తేదీ వరకు 96 మంది వార్డు సభ్యులకు 23 నుండి 27 వరకు రెండో దశల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిన్నర యాకయ్య టిఓటిలు దేవయ్య సుమన్ వెంకన్న ప్రణీత్ రామోజీ పాల్గొన్నారు.

## కారణజన్ముడు కేసీఆర్

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

తెలంగాణ జాతి పిత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఇనుగుర్తి మండల పరిధిలో అన్ని గ్రామాలల్లో ఘనంగా జరిగాయి. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ది చేసిన పనులను కీర్తిస్తూ..అన్ని గ్రామాల్లో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా చేసుకున్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీఏసీఎస్ మాజీ చైర్మన్ దీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి



గండు నాగన్న, నాయకులు పింగిలి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, మాజీ సర్పంచ్ బానోత్ రామన్న, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, అయ్యగారిపెల్లి బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి, ఉపసర్పంచ్ ఈర్ల, యాక్యా, మాజీ వార్డు సభ్యులు పప్పుల యాకయ్య, పప్పుల వెంకన్న 108, పింగిలి ప్రభాకర్, చాపల మల్లన్న, బూర రజనీకాంత్, మోటమరి యాకసాయిలు, బేతమల్ల సురేష్, చెట్టబోయిన క్రాంతి, మల్లయ్య, వీరన్న, మనోజ్, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పవన్

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:*

సీఎంకప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన బోళ్ల పవన్ ఎంపికైనట్లు సీఎం కప్ క్రీడల ప్రత్యేక శిక్షకులు, కోమటిపల్లి హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎల్సుగొండ మధుకర్ తెలిపారు. వారి ఆధ్వర్యంలో కబడ్డీ ఆటలో పవన్ ప్రత్యేక శిక్షణ పొందినట్లు తెలిపారు.. క్రీడా మెలకువలు పొంది జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. దీంతో స్థానిక జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం కళ్లెం వెంకట్ రెడ్డి మంగళవారం నాడు క్రీడాకారుడు పవన్ తో పాటు పిడి మధుకర్ ను అభినందించారు. రాష్ట్రస్థాయిలో సైతం రాణించి ప్రథమ స్థానం కైవసం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు. ఇరువురిని ఇనుగుర్తి మండల క్రీడాభిమానులు, కోమటిపల్లి గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సైతం అభినందించారు.






## తొర్రూరు లో హై టెన్షన్

### కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం...

### ఎర్రబెల్లి పిఏ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి...

### ఎన్నిక వాయిదా వేయడం దుర్మార్గం...

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...

*తొర్రూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

మున్సిపల్ చైర్మన్ ఎన్నికల తొర్రూరులో హై టెన్షన్ వాతావరణం నెలకొంది కాంగ్రెస్ విఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం తో పాటు ఎర్రబెల్లి పీఏ పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది సోమవారం తొర్రూరు మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ నుంచి ఇద్దరు వార్డు కౌన్సిలర్లు పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న క్రమంలో తొర్రూరు మున్సిపల్ ఆఫీస్ దగ్గర హైటేషన్ నెలకొంది దీంతో బిఆర్ఎస్ భారీ జన సమీకరణ చేసిన క్రమంలో పోలీసులు మోహరించారు అప్పటికే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది ఇరువర్గాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసులను సైతం తో కార్యాలయంలోకి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపుతప్పినట్లు అవుతుందని తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలను చదరగొట్టారు మున్సిపల్ కార్యాలయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేరుకున్న సందర్భంలో ఆయనను పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు సమీపంలోని ఓ భవనంలో ఎర్రబెల్లిని గృహ నిర్బంధం చేశారు. మా పార్టీ అభ్యర్థులకు విప్ గా నేను అవసరమైన పత్రాలను మా అభ్యర్థులకు జారి చేసేందుకు వెళ్ళగా పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని లోపలికి పంపించడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఎర్రబెల్లి మండి పడ్డారు మున్సిపాలిటీలో మొత్తం వార్డులు 16, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి 18 ఓట్లు టిఆర్ఎస్ కు 9 వార్డులు కాంగ్రెస్ కు ఏడువార్డులు ఉండగా ఎమ్మెల్యే ఎంపీ తో కలిపి రెండు ఎక్స్ అఫీషియో గా ఓటు నమోదు చేసుకోవడంతో ఇద్దరికీ అనుకూలంగా తొమ్మిది వచ్చాయి. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మెజార్టీ స్థానాలు మేమే గెలిచాం ఓట్లతో కాంగ్రెస్ ఏదో చేయాలని చూస్తుందని ఎంపీ కడియం కావ్య 2025 లో వరంగల్ లో ఎక్స్ అఫీషియో ఓటును నమోదు చేసుకున్నారని ఇప్పుడు తొర్రూరులో నమోదు నమో చేసుకున్నారని అన్నారు ఎంపీ కావ్య ఓటు పరిగణలోకి తీసుకుంటే కోర్టుకు వెళ్తామని మాజీ మంత్రి తెలిపారు. చివరకు అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు....

**.ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గం..**

.తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నుకుని వాయిదా వేయడం దుర్మార్గ చర్య అని విమర్శించారు బిఆర్ఎస్ కు అనుకూలమైన మెజార్టీ ఉండి ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని అన్నారు ప్రజల తీర్పును గౌరవించకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ వైఖరి పై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు



# నేటి నుండి నాగులమ్మ జాతర

*గంగారం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

గంగారం మండలం మర్రిగూడెం లో సువర్ణపాక వంశీయులు కొలిచే శ్రీ శ్రీ శ్రీ నాగులమ్మ జాతర బుధవారం నుండి ప్రారంభం కానుంది. మేడారం సమ్మక్క కు చెల్లెలుగా, పగిడిద్దారాజుకు రెండో భార్యగా ఉండి కాకతీయులతో జరిగిన పోరాటం లో విరోచితంగా పోరాడిన నాగులమ్మ సంపెంగ వాగులో వీరమరణం పొందారు. ప్రతి రెండేండ్లకొకసారి జరిగే మేడారం జాతర అనంతరం సమ్మక్కభర్త పగిడిద్ద రాజును పునుగొండ్లలో పెనుక వంశీయులు జాతర జర్పిస్తారు. శ్రీ శ్రీ శ్రీ నాగులమ్మ జాతరను మర్రిగూడెం లో సువర్ణపాక వంశీయులు 3రోజుల పాటు అంగరంగ వైభావంగా జాతర కొనసాగిస్తారు. ఈ జాతరకు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ నాగులమ్మ అమ్మవారి దీవెనలతో సంతానం విద్య ఉద్యోగం వ్యవసాయం అభివృద్ధి కోసం అమ్మవారు కోరిన కోర్కెలు తీరుస్తారని అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకొని తల్లి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ముసలమ్మ సన్నిధిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

*కొత్తగూడ, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త*

బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను మండలంలోని గుంజేడు ముసలమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఆలయ ప్రాంగణంలో పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి,



పంపిణీ చేస్తూ వేడుక జరుపుకున్నారు. కెసిఆర్ కు ముసలమ్మ తల్లి దీవెనలు ఉండాలని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గారాం సర్పంచ్ బానోత్ యకమ్మ పరమేష్, యూత్ ప్రధాన కార్యదర్శి లెంకలపల్లి శ్రీను,సినియర్!!!నాయకులు పసులు గట్టయ్య, కొనకటి సంపత్, జిమిడి శ్రీను, అవుల రమేష్, వార్డ్ మెంబర్ సిరబోయిన వీరన్న, మాలోత్ భద్రు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ వీరన్న, బానోత్ రవీందర్, పస్తాం ఎలయ్య, మాలోత్ గణేష్, బండి శివ, బండి రంజిత్, హార్కవత్ విజేందర్ పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ పార్టీ లో చేరిక

*కొత్తగూడ, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త*

మాస్ లైన్ పార్టీ మండల నాయకులు ఐత శ్రీరాములు, కొనకటి చిన కొమరయ్య, అలుగోజు వెంకన్నలు ఆ పార్టీకి రాజీనమా చేసి సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు గోపన్న మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ప్రజాపందా, న్యూడెమోక్రసీ పార్టీ లో పని చేస్తూ అనేక ఆటు పోట్లు ఏదురుకొన్నట్లు, పోరాటాల్లో పాల్గొన్నారని, భూమి భుక్తి వి ముక్తి కోసం పని చేస్తున్న పార్టీ లో చేరారని వివరించారు. పార్టీ లో చేరిన వారికికండువాలు కప్పి పార్టీ లోకి ఆహానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు, కార్యకర్తలు జీవన్, సాంబ రాజు, రాయ మల్లు, లక్ష మ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన కాంగ్రెస్ సంబరాలు

*కొడకండ్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికైన సందర్భంగా కొడకండ్ల మండలం బస్టాండ్ చౌరస్తాలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ పార్టీ శ్రేణులు ఆనందోత్సా



హాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు టిఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అలజడులు సృష్టించి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ఎన్నికుట్రలు పన్నినా పాలకుర్తి సోమేశ్వరస్వామి ఆశీస్సులతో ధర్మం, న్యాయం కాంగ్రెస్ వైపు నుంచి చైర్మన్ వైస్ చైర్మన్‌లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన తునం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సోమ రజిని రాజశేఖర్లకు, నూతన మున్సిపల్ పాలకవర్గానికి కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, ఎంపీ కడియం కావ్య నాయకత్వంలో రాబోయే ఎన్నికలైనా కొడకండ్లతోపాటు మొత్తం నియోజకవర్గం అంతట కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్, కొడకండ్ల పట్టణ అధ్యక్షులు మశ్రం రవీందర్, సర్పంచులు యాకు నాయక్, కున్సోత్ యాకు నాయక్, సోనియా, నరేష్ నాయక్, వెన్నం శ్రీనివాస్, ఐతరాజు రాజు, ఏఎంసీ డైరెక్టర్లు, నాగరాజు, వెంకట్ రెడ్డి, వల్లబోజు రమేష్, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ మధుసూదన్ యువజన అధ్యక్షులు కొడకండ్ల దూదిమెట్ల యాకేష్ యాదవ్, నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా పండ్లుపంపిణీ

*నర్మెట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*



మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నర్మెట మండల శాఖ అధ్యక్షులు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నీరటి సుధాకర్, వెల్దండ సర్పంచ్ కాంతి ఆంజనేయులు, జంగటి అశోక్, కొన్నె ప్రసాద్, బండి రామిరెడ్డి, ముక్కెర రామస్వామి, మహేశ్వరం రాధాకృష్ణ, అమ్మపురం ఉపసర్పంచి కృష్ణారెడ్డి, పాతూరి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గూడూరులో కెసిఆర్ జన్మదిన వేడుక

*గూడూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ మేరకు చంద్రుగూడెంలోని పార్టీ కార్యాలయంలో



ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎండి కాసిం, సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, జలగం సంపత్ రావు, బానోతు నరసింహనాయక్, కాల్సాని వేణు మాధవరెడ్డి, బెజ్జం రమేష్, భూక్యా చందర్, ఎండి రహీం, భూక్యా సురేష్, వల్లెపు శ్రీను, ఎదునూరి వెంకన్న, చీదురు వెంకన్న, నూకల అశోక్, బానోతు విజయ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు బొడిగం చంద్రరెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉక్కు సంకల్పం



కలిగిన ఆ ఒక్కడే కేసీఆర్ ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. పదేండ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం నుండి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట వరంగా మారిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, సిద్ధిరాంరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, గంధమల్ల నరేందర్, అల్వాల ఎల్లయ్య, అజీమ్, కర్నాల వేణు, గంధమల్ల మహేష్, చింతల వెంకటయ్య, దేవరకొండ మల్లేశం, బొమ్మెన ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, ఎద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములను రక్షించండి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని రక్షించాలని బచ్చన్నపేట తహసీల్దారుకు బచ్చన్నపేట వాసులు ఫిర్యాదు చేశారు. బచ్చన్నపేట మండలంలోని చిన్నరామచర్ల గ్రామం శివారులో సర్వే నెంబర్ 174లో అసైన్డ్ భూమి బచ్చన్నపేట మండలకేంద్రంలోని రాజీవ్ రహదారి అనుకొని ఉంటుంది. భూముల రెట్లు పెరగడంతో కొందరు వాటిపై కన్నువేసి అన్యాక్రంతం చేస్తున్నారని ఆరోపిస్తూ బచ్చన్నపేట గ్రామానికి చెందిన కర్రె ప్రకాష్, కర్రే రామయ్య బచ్చన్నపేట తహసీల్దారు హుస్సేన్‌కు పిర్యాదు చేశారు. అసైన్డ్ భూములను అన్యాక్రంతం కాకుండా చూడలాని ఈసందర్భంగా వారు కోరారు.



# కేయూలో ఏఐఎస్ఎఫ్ మహాసభలు విజయవంతం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :*

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) హన్మకొండ జిల్లా 2వ మహాసభలు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ ఆడిటోరియంలో ప్రణీత్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరై సభను ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే దిశగా కుట్రపన్నుతోందని ఆరోపించారు. ప్రతీఏటా విద్యారంగానికి కేటాయించే నిధుల్లో కోతలు విధిస్తూ ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టి, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇవ్వడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కుమార్, చరణ్, జక్కుల భాను ప్రసాద్, జ్యోతి, రవితేజ, వినయ్, చరణ్ వివిధ మండలాల నుండి 150మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.



## బయ్యారంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఐపీ పెట్టడానికి సిద్ధం....?

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 17.**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన ఒ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సుమారు 5 కోట్ల రూపాయల దివాలా పిటిషన్(ఐపీ) దాఖలు చెయ్యడానికి సిద్ధం అయినట్లు మండలంలో చర్చించుకుంటున్నారు.సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా బంధువులు,స్నేహితుల వద్ద అధిక వడ్డీకి కోట్లలో అప్పులు చేసినట్లు సమాచారం.గత రెండు సంవత్సరాలనుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం లాభసాటిగా సాగడం లేదని అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టే పరిస్థితి కనపడడం లేదని సదరు వ్యాపారి ఐపీ పెట్టడానికి సిద్ధపడుతున్నట్లు సదరు వ్యాపారి సన్నిహితులకు చెబుతున్నట్లు సమాచారం.మండలం లో గతంలో కొంతమంది వ్యాపారులు,చిట్టీలు నడిపే వారు బయ్యారం మండల వ్యాప్తంగా 15 కోట్ల రూపాయలు ఎగొట్టిన పరిస్థితి ఉంది..మళ్ళీ మరొక వ్యక్తి ఐపీ కి సిద్ధపడుతుండడంతో మండలంలో అప్పు ఇవ్వాలంటే జంకుతున్నట్లు సమాచారం..ఆ వ్యాపారి ఐపీ పెట్టడానికి నేడో రేపో రంగం సిద్ధం చేయనున్నట్లు సమాచారం.

## రైతులకు ఎన్ఏసీఎల్ అవగాహన

**నల్లబెల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



వ్యవసాయ సాగులో నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని సాగు చేసుకోవడంతోపాటు భూసారాన్ని కాపాడుకోవాలని ఎన్ ఎ సి ఎల్ రివిజినల్ మేనేజర్ తిరుపతి రైతులకు సూచించారు. ఎన్ ఎ సి ఎల్ ఇండస్ట్రీస్ (నాగార్జున) కంపెనీ ఆధ్వర్యంలో మండలంలోని మేడపల్లి గ్రామంలో మంగళవారం వరి పంటలో వచ్చు పురుగు తెగుళ్లపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. నాగార్జున కంపెనీ ఉత్పత్తులైనటువంటి అటామిక్, కాలిక్స్, ఆస్కార్, గాలెంట్, ఈజీ లా గురించి అన్నదాతలకు వివరించడంతోపాటు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులు వాతావరణానికి అనుకూలమైన నాణ్యమైన విత్తనాలను విత్తుకొని సాగు చేసుకున్నట్లయితే ఇటు భూసారం కాపాడుకోవడంతోపాటు అటు అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా వారు సూచించారు. అనంతరం ప్రొజెక్టర్ తో స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. డెవలప్మెంట్ మేనేజర్ వినీత్ రెడ్డి, టెర్రిటరీ మేనేజర్ అశోక్, డిస్ట్రిబ్యూటర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన

**వర్ధన్నపేట/ ఫిబ్రవరి 17 ప్రభాత వార్త**

క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీరాజ్ చట్టం 2018 నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వార్డు సభ్యులకు ఉన్న అధికారాలు, గ్రామ సభల నిర్వహణ, మరియు గ్రామ అభివృద్ధిలో వారి భాగస్వామ్యంపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా నిధుల వినియోగం, పల్లె ప్రగతి పనుల పర్యవేక్షణలో వార్డు సభ్యుల పాత్రను ఎంతో ఉంటుందని, కేవలం ప్రజాప్రతినిధిగా ఎన్నికవడం మాత్రమే కాకుండా, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా వార్డు సభ్యులు ఎదగాలి అనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నిర్ణయాధికారం మరియు టీమ్ వర్క్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చట్టంపై అవగాహన ఉండటం వల్ల పాలనలో పారదర్శకత పెరుగుతుందని తమ విధులను తెలుసుకోవడం ద్వారా గ్రామ నిధుల వ్యయంలో వార్డు సభ్యులు జవాబుదారీగా వ్యవహరించే అవకాశం ఉంటుందని ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. శిక్షకులుగా రామారావు, శ్రీనివాసు, పద్మనాభ స్వామి, విజేందర్, నరసయ్య పాల్గొని వార్డు సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు.



# మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

### అదనపు కలెక్టర్కు వినతిపత్రం

**టేకుమట్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

టేకుమట్ల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని. మంగళవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మారెపల్లి మల్లేష్ మాట్లాడుతూ. అదనపు జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ సానుకూలంగా స్పందించారని అన్నారు. టేకుమట్ల, మొగుళ్ళపల్లి, చిట్యాల మండలాలలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు,



వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నుండి అగ్నిమాపక కేంద్రం ఈ మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రోజున రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన మారం కిరణ్ అనే రైతు గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోగా భూపాలపల్లి నుండి అగ్నిమాపక కేంద్రం గ్రామానికి చేరుకునేసరికి అవి అగ్ని ఆహుతి అయ్యాయని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాల్యంలోనే పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**వర్ధన్నపేట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కిషోర రక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్య బృందం రక్తహీనతను గుర్తించేందుకు రక్త పరీక్షలు, బ్లడ్ గ్రూపింగ్. హృదయ స్పందన రేటు, గుండె పనితీరు. దృష్టి లోపాలను గుర్తించేందుకు విజన్ టెస్ట్. ఎత్తు, బరువు మరియు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యల గుర్తింపు లాంటి విద్యార్థులకు పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధులను దరిచేరకుండా చూసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాజు, ఏఎన్ఎం దేవయాని, హెల్త్ అసిస్టెంట్ వేణు ప్రసాద్, సిబ్బంది పూల, ప్రేమలత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ను సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త**



భూపాలపల్లి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో 28 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన భోగం నరేందర్ ను సన్మానం చేయడం జరిగింది. అంతకుముందు టీఆర్ఎస్ అధ్యక్షులు కే చంద్రశేఖర రావు జన్మదిన పురస్కరించుకొని కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. బ్రాంచ్ సెక్రటరీ లు బి కుమారస్వామి, బతిని సుదర్శన్, వెంకటరాజం, సరోత్తం రెడ్డి, కిషన్ నాయక్, రమేష్, త్రివేద్, క్లారికెల్ ఇంచార్జి వామన్‌పటేల్ నాయకులు ఫిట్ సెక్రటరీ లు సురేష్ చారి, రాజేందర్, మహేందర్ పటేల్, రాజయ్య, శివ రెడ్డి, గౌస్, మూర్తి తదితరులు పాల్గొని కౌన్సిలర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పరిశీలించిన సర్పంచ్

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:**



మండలం లోని పోతుగల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి ఉపాధి హామీ పనులను పర్యవేక్షి ంచారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉపాధి హామీ పనులతో నిరుపేద ప్రజలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో మంచినీటి సౌకర్యం, వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను సూచించారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**టేకుమట్ల ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**



టేకుమట్ల మండల కేంద్రంలో మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, బాణాసంచాలు కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించిన ఘనత కెసిఆర్ కి దక్కిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఉండి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టారని కొనియాడారు. ప్రజలు మళ్లీ తెలంగాణలో కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారు అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బందెల నరేష్, దుద్యాల మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి ఉపేందర్ రావు, మాజీ ఎంపీటీసీ పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మండల నాయకులు బొడ్డు సదానందం, కొండ్ర ఓదెలు, టౌన్ అధ్యక్షులు నిమ్మల స్వామి, నల్లబెల్లి రవీందర్, దొడ్ల కోటి, పెరికారి నరసింహారావు, వెలిశెట్టి సురేష్, కుందన పెల్లి మాజీ సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య, పసరగొండ లక్ష్మణ్, ఎంబాడి రాజేందర్, రాజ్ కుమార్, అభిరాజ్, జక్కుల కిరణ్, అరుణ్ కుమార్, చలకాని రాజేష్, సాదా మహేందర్, జెట్టి మహేందర్, వర్దాచారి, ఎల్ల స్వామి, ప్రభాకర్ రావు, రాజయ్య, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నుకోబడిన 14 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు సభ్యులకు మొదటి విడుత శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో సురేందర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులు వారి యొక్క విధులు మరియు గ్రామ పంచాయతీ రాజ్ చట్టం 2018 గురించి వార్డు సభ్యులకు వివరించడం జరుగుతుందన్నారు. అందరూ వార్డు సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నరేష్ శరత్ చంద్ర, దేవేందర్ పాల్గొన్నారు.



## 30 ఏళ్ల నీటి కష్టానికి ముగింపుమహిళా సమాఖ్య భవనానికి టాయిలెట్ సదుపాయంగ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

– సర్పంచ్ పరికి రమేష్ బాబు....

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 17**

హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలంలోని గూడెప్పాహాడ్ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న తీవ్రమైన త్రాగునీటి సమస్యకు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పరికి రమేష్ బాబు శాశ్వత పరిష్కారం చూపించారు.గ్రామంలోని పద్మశాలి కాలనీ వాసులు దాదాపు 30 సంవత్స రాలుగా త్రాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎన్నికల సమయంలో సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆయన, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి సహకారంతో సమస్య



పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఇరిగేషన్ అధికారులతో బావిలోని నీటిని పరీక్షి ంచించి, పాడైన పైపులైన్‌ను తొలగించి నూతన పైపులైన్ ఏర్పాటు చేయడం ద్వారా కాలనీ వాసులకు త్రాగునీటి సరఫరా పునరుద్ధరించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలకే అత్యధిక ప్రాధాన్యం ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా 25 వేల ఆర్థిక సహాయం

**.శాయంపేట, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త)**



శాయంపేట 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుతూ తమ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.శాయంపేట గ్రామానికి చెందిన మెరగుత్తి కిరణ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అకాల మరణం పట్ల తీవ్ర మనస్తాపం వ్యక్తం చేస్తూ, తమతో పాటు చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు.ఈ క్రమంలో కిరణ్ భార్య పిల్లలకు రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తమతో కలిసి గడిపిన పాఠశాల రోజుల్ని గుర్తుచేసుకుంటూ మిత్రులు కిరణ్ కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ధైనంపల్లి సుమన్, మారపల్లి చిరంజీవి (12వ వార్డ్ నెంబర్), గొట్టిముక్కల రాజకుమార్ రాజు, ఆకునూరి సూర్యప్రకాశ్, సురేష్, బూర నాగరాజు, కుమారస్వామి, మారపల్లి సారంగపాణి కోటి తదితరులు పాల్గొన్నారు.

## అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం 50 కిలోల బియ్యాన్ని అందజేత

**కాజీపేట్ ఫిబ్రవరి167(ప్రభాత వార్త**

)కాజీపేట 63వ డివిజన్ ఏఆర్ నగర్ నివాసికటుకూరి.హంసరాజు మాదిగ బిడ్డ గుండెపోటుతో మరణించిన విషయము తెలుసుకుని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని,అందించినారు.కాజీపేట పట్టణంలో మాదిగ జాతి అభివృద్ధి విషయంలో అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ముందుండి పనిచేస్తున్నది.మాదిగ జాతి బిడ్డలకు శుభ, అశుభ కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం, ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాద ారులు,పసునూరి.మనోహర్,సంఘం,చైర్మన్,బొడ్డు.దేవయ్య,కన్వీనర్,మేకల. మల్లికార్జున్,కో కన్వీనర్,రామగిరి.శ్రీనివాస్ రేణిగుంట్ల,ఉమామహేష్



కుమార్,కోశాధికారి,కొండ్ర.తిరుపతి,గాజుల విజయ్,ఆర్గనైజర్స్, వనఎ ాకల.రాజేం దర్,కవ్వంపల్లి,మోహన్ రావు, నదునూరి సాయి,కాదాసీ.లక్ష ్మణ్,గాదె సామిల్,నదునూ రి.రాజేశ్వరరావు,నంది పాక,శంక ర్,నదునూరి.శ్రీనివాసరావు,ఆరూరి.కుమారస్వామి,పసునూరి.ఎల్లయ్య,బరిగ ల కుడి.స్వామి,కట్కూరి.అరుణ్,కట్కూరి. శ్రీనివాస్,తదితరులు హా జరై,కటుకూరి హంసరాజు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు.

## ఫిబ్రవరి 23న రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్ష రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని వెంటనే చెల్లించాలని ఆందోళన

**ఫిబ్రవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :17**



ఫిబ్రవరి 2026 న మంగళవారం హనుమకొండ లోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ హనుమకొండ జిల్లా కార్యాలయ భవనంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించబడినది. ఈ కార్యవర్గ సమావేశం ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహారెడ్డి మాట్లాడుతూ మార్చి 2024 నుండి జనవరి 2026 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రిటైర్డ్ అయి 23 నెలలు గడిచినా రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో పెన్షనర్లు మానసిక వేదనకు గురి అయి, ఆరోగ్యం క్షీ ణించి అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ, కొంతమంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు చెల్లించలేని స్థితిలో డబ్బులు లేక రిటైర్మెంట్ డబ్బులు కొరకు ఎదురు చూస్తూ రిటైర్మెంట్ బకాయిలు రాకముందే వాటిని కళ్ళ చూడక ముందే, అప్పులు చెల్లించలేక బ్యాంకు ఈఎంఐ లు కట్టలేక, పిల్లల పెళ్ళిళ్ల చేయలేక, మానసిక క్షోభకు గురి అయి అనారోగ్యంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 65 మంది ఉద్యోగులు చనిపోయినా గాని, ముఖ్యమంత్రి కనికరించకపోవడం ఏమాత్రం పెన్షనర్ల పట్ల దయా, కనికరం లేకుండా ఉండడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన జిపిఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్ లీవు ఎన్ క్యాష్ మెంట్, పి.ఆర్.సి.2020 ఏరియర్స్, సరెండర్ లీవులు తదితర పెండింగ్ బకాయిలు అన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ (ఎస్.జి.పి.ఏ.టి.) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు మరియు ఇందిరా పార్క్ లో రెండు పర్యాయాలు మహా ధర్నాలు చేసినప్పటికీ ప్రభుత్వము చలించని పక్షంలో ఈనెల 23 సోమవారం రోజున ..హనుమకొండలోని ఏకశిలా పార్కు నందు హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో ఉదయం 10:30 నుండి నాలుగు గంటల వరకు నిరాహార దీక్షను చేపడుతున్నామని ఆ నిరాహార దీక్షలో హనుమకొండ, వరంగల్ జిల్లాలలోని బాధిత రిటైర్డ్ పెన్షనర్ లందరూ పాల్గొని నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి. వీరస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ. పురుషోత్తం, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సమ్మారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యం. సింగారెడ్డి, రత్నాకర్, ఆగయ్య, సుబ్బారావు, హనుమకొండ ఎస్.టి.ఓ. జనరల్ సెక్రెటరీ కందుకూరి దేవదాసు, రాధ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో జి. సత్యనారాయణ, కె. సుధాకర్ రెడ్డి,సుక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### చిన్నారితో కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 17**

ఆత్మకూర్ మండల కేంద్రంలో తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారితో కేక్ కట్ చేసి కేసీఆర్ పుట్టినరోజును ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు పాల్గొన్నారు. కామారం, పెంచికలపేట సర్పంచులు తోట కుమారస్వామి, మందపెల్లి ప్రసాద్, ఆత్మకూర్, చౌల్లపెల్లి ఉపసర్పంచులు బాషబోయిన పైడి, పూజరి కుమారస్వామి హాజరయ్యారు.అలాగే మాజీ వైస్ ఎంఫీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంఫీటీసీ మందపెల్లి సంజీవయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.



అంకూస్, మాజీ సర్పంచులు వంగాల భాగవాన్‌రెడ్డి, రంపీస మనోహర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు బాషబోయిన సాగర్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఆంద్రు విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.ఆత్మకూర్, పెంచికలపేట, కటాక్షాపూర్, తిరుమలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, జిల్లపెల్లి సుధాకర్, శ్రీరాంశెట్టి సుమన్, బూర సాంబయ్య, అలాగే మల్కపేట, తిరుమలగిరి, నీరుకుళ్ల గ్రామ పార్టీ కార్యదర్శులు మాదం శ్రావణ్, ఇర్సడ్ల కుమారస్వామి, వంగేటి వేణు, వార్డు సభ్యులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## చెట్టు నరికిన కలప వ్యాపారికి రూ. 4,440 జరిమానా.

**శాయంపేట ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త)**

శాయంపేట మండలంలోని శాయంపేట గ్రామంలో అనుమతి లేకుండా చెట్టును నరికిన ఘటనలో అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం, రైతు సంజీవరావుకు చెందిన తుమ్మచెట్టును శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన కలప వ్యాపారి బండారు ఓదేలు అటవీ శాఖ అనుమతి లేకుండా యంత్రంతో నరికినట్లు తెలిసింది.ఈ విషయాన్ని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ మరియు పర్యావరణ పరిరక్షణ ఐఖ్యవేదిక సభ్యుడు మారపెల్లి సునీల్ గుర్తించి హన్మకొండ రేంజ్, పరకాల డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్ రావుకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న డిప్యూటీ రేంజర్ వై. కోటేశ్వర్ రావు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా



తుమ్మచెట్టును నరికినందుకు కలప వ్యాపారి బండారు ఓదేలు పై కేసు నమోదు చేసి రూ. 4,440 జరిమానా విధించారు.అటవీ శాఖ అనుమతి లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## హసన్ పర్తి మండలంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**హసన్ పర్తి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన వేడుకలను హసన్ పర్తి మండల కేంద్రంతో పాటు, ఎర్రగట్టుగుట్ట క్రాస్, భీమారం, ప్రాంతాలలో బి ఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలో 66వ డివిజన్ సీనియర్ నాయకుడు కందుకూరి చంద్రమోహన్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ నేటి తెలంగాణ స్వరూపానికి శిల్పి కెసిఆర్ అని గుర్తు చేశాడు. ఎర్రగట్టుగుట్ట క్రాస్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించకున్నారు. అదేవిధంగా భీమారం 55వ డివిజన్లో అటేకం



రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గరిగే మురళి, భగవాన్ రెడ్డి, బండ రత్నాకర్ రెడ్డి, తల కొక్కుల మల్లయ్య,, పోతరాజు చిన్నస్వామి, నలిగేటి సాంబయ్య, పెద్దమ్మ శ్రీనివాస్, ఆరేపల్లి శ్రవణ్, సంఘాల విక్టర్ బాబు, చింతల లక్ష ్మణ్ , రాయ కంటి సురేష్, గుంజే సాయికుమార్, మేకల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుడా ఆధ్వర్యంలో అరే సూపర్ స్పేస్ ల్యాబ్

### కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

**ఫిబ్రవరి 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఎక్స్ప్లోరా స్పేస్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్ డ్రైవ్ లో భాగంగా, ఫిబ్రవరి 18 నుండి 27 వరకు వరంగల్ భద్రకాళి బండ్ వద్ద ప్రజల కోసం స్టార్ గేజింగ్ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని.. ఈ కార్యక్రమం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో, ఏటిడిఆర్ఎల్ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్, రిజిస్టర్డ్ ఇస్రో స్పేస్ ట్యూటర్ శశాంక్ భూపతి, మరియు నిట్ వరంగల్ అకడమిక్ భాగస్వామ్యంతో మరియు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో నిర్వహించబడుతోందని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. అనంతరం కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పేయి , వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు మరియు నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుద్ధి, ఇస్రో నిట్ నోడల్ ఆఫీసర్ ఆంజనేయులు గార్లతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కోసం నాలుగు ప్రొఫెషనల్ ఖగోళ టెలిస్కోపులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడి, చంద్రుడు, గ్రహాలు మరియు లోతైన ఆకాశ వస్తువుల పరిశీలనకు ప్రజలు మరియు విద్యార్థులకు అవకాశం కల్పించబడింది. ఖగోళ పరిశీలనతో పాటు, వరంగల్లో ఐ ఎస్ ఆర్ ఓ మిషన్ గ్యాలరీ థీమ్ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ మిషన్ గ్యాలరీలో ఐ ఎస్ ఆర్ ఓ రాకెట్ మోడల్స్ మరియు మిషన్ నమూనాలు ప్రదర్శించబడి, భారతదేశ అంతరిక్ష ప్రయాణాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా చూపించబడుతోంది. నేషనల్ సైన్స్ డే సందర్భంగా, ఎక్స్ప్లోరా స్పేస్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా రుద్రమ వి.01 మోడల్ రాకెట్ ప్రయోగం నిర్వహించబడుతోంది. రుద్రమ వి.01 అనేది ఎక్స్ప్లోరా కార్యక్రమంలో భాగంగా రూపొందించిన ఒక విద్యాపరమైన మోడల్ రాకెట్. ఇది విద్యార్థులు మరియు ప్రజలకు రాకెట్లు ఎలా పనిచేస్తాయో సులభంగా అర్థమయ్యేలా చూపించడానికి రూపొందించబడింది. ఈ రాకెట్ ప్రయోగం పిల్లలలో ఊహాశక్తిని పెంచి "నేనూ రాకెట్ చేయగలను" అనే ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. ఇది తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి శాస్త్రం మరియు అంతరిక్షం గురించి తెలుసుకునేలా ప్రోత్సహిస్తుంది. రుద్రమ వి.01 ఒక ప్రారంభ దశ మిషన్గా, భవిష్యత్తులో విద్యార్థులు రాకెట్లు, ఉపగ్రహాలు, రోవర్లు మరియు అంతరిక్ష సాంకేతికతను నేర్చుకుని నిర్మించేందుకు ప్రేరణగా నిలుస్తుంది. పాఠశాలలు,




కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ప్రజలను కలుపుతూ నగరవ్యాప్తంగా అంతరిక్ష విద్యా వాతావరణం సృష్టించడమే లక్ష్యం. ప్రత్యక్ష ఖగోళ పరిశీలనలు, రాకెట్రీ ప్రదర్శనలు, ఉపగ్రహ రూపకల్పన అవగాహన, రోవర్ కాన్సెప్ట్లు మరియు భవిష్యత్ అంతరిక్ష నివాసాలపై అవగాహన కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఎక్స్ప్లోరా కార్యక్రమం వరంగల్ పురాతన వాస్తు శిల్పకళలోని గణితీయ ఖచ్చితత్వాన్ని ఆధునిక ఉపగ్రహ మరియు రాకెట్ ఇంజినీరింగ్ అనుసంధానిస్తుంది. భారతదేశ అంతరిక్ష రంగం వేగంగా అభివృద్ధి చెందుతూ వివరాల ప్రకారం, భారతదేశ అంతరిక్ష రంగం ప్రస్తుతం 8 బిలియన్ల విలువను కలిగి ఉండగా, 2033 నాటికి 44 బిలియన్లకు చేరుకునే అవకాశం ఉంది. విద్యార్థులకు భవిష్యత్ అవకాశాలను తెరుస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలకు కూడా అంతరిక్ష విద్యను విస్తరించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. ఎక్స్లోరా ఒక దీర్ఘకాలిక కార్యక్రమంగా కొనసాగుతూ, వరంగల్ను అంతరిక్ష విద్య, పరిశోధన మరియు తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయడమే దీని లక్ష్యం.

# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల రేపటి నుంచి ఈ నెల 28 వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో భద్రత, రవాణా, పారిశుధ్యం, వైద్య, విద్యుత్ తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు తన చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రధాన ఉత్సవాలకు ప్రత్యేక చర్యలు.**

.బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఫిబ్రవరి 24న జరిగే ఎదుర్కోలు మహోత్సవం, 25న స్వామివారి కళ్యాణ మహోత్సవం, 26న దివ్య విమాన రథోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు హాజరవుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక భద్రత, దర్శన, రవాణా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

**భక్తులకు అన్ని సౌకర్యాలు , పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి..**

ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శానిటేషన్, తాగునీరు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**పటిష్ట పోలీసు బందోబస్తు**

,ట్రాఫిక్ నియంత్రణ..బ్రహ్మోత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. గుట్టపైకి వెళ్లే ఘాట్ రోడ్లు, ఫుట్పాత్లలో గుంతలను వెంటనే పూడ్చాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక బస్సులు, వైద్య శిబిరాలు సిద్ధందూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అదనపు బస్సులు నడపడంతో పాటు పాత బస్టాండ్ నుంచి గుట్టపైకి షటిల్ సర్వీసులు నిర్వహించాలని సూచించారు. గుట్టపై, బస్టాండ్ వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖను ఆదేశించారు.

**సమన్వయంతో ఘనంగా నిర్వహించాలి..**

.భక్తుల భాగస్వామ్యంతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్ ఫ్లెక్సీ తో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ధర్మసాగర్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త ):**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ జాతిపితగా, తెలంగాణ సాధకుడిగా పేరుగాంచిన కేసీఆర్ 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలో తెలంగాణను ఉన్నత స్థాయిలో నిలిపిన నాయకుడిగా పాల్గొన్నవారు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సాయిపేట మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నిర్వహించారు. డ్రోన్ ఫ్లెక్సీ ద్వారా కేసీఆర్ చిత్రపటాన్ని ఆకాశంలో ఎగరవేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మారగోని రాజు మామిడి కుమార్ సోంపల్లి కరుణాకర్ సోంపల్లి రత్నాకర్ మామిడి అనిల్ పెరుమాళ్ళ శ్రీను బోడ పట్ల వెంకట్రాజం మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

